
ఆంధ్రజ్యోతి

****

ANDHRAJYOTHY



నల్లగొండ

5 మంగళవారం 10 జూన్ 2025

చికెన్ ధరలు	
లైవ్	124
డ్రెస్	184
స్కిన్‌లెస్	210
గుడ్డు డజన్	66
ఉష్ణోగ్రత	
గరిష్ఠం	37.5
కనిష్ఠం	22.4

పర్యాహరణం

- విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం
- విక్రయాలపై నామమాత్ర దాడులు
- ప్రచారార్భాటం తప్ప పరిరక్షణ చర్యలు శూన్యం

డెడ్‌స్టోరేజీకి చేరువలో సాగర్..

- ప్రస్తుతం 511.90 అడుగుల వద్ద నీటిమట్టం
- డెడ్‌స్టోరేజీకి ఎగువన అందుబాటులో 3టీఎంసీల నీరు
- రెండు తెలుగు రాష్ట్రాలకు తాగునీటికి 14 టీఎంసీలు అవసరం

నాగార్జునసాగర్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరువలో ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా, డెడ్‌స్టోరేజీ నీటి మట్టం 510 అడుగులు (131.5607టీఎంసీలు). కాగా, ప్రస్తుతం సాగర్ నీటిమట్టం 511.90 అడుగులు (134.9183టీఎంసీలు)గా ఉంది. మరో అడుగున్నర తగ్గితే సాగర్ నీటి మట్టం డెడ్‌స్టోరేజీకి చేరుకుంటుంది. ప్రస్తుతం డెడ్‌స్టోరేజీకి ఎగువన కేవలం 1.90అడుగుల నీరు(3 టీఎంసీలు) మాత్రమే అందుబాటులో ఉంది. సాగర్ ప్రాజెక్టు పరిధిలో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, జంటనగరాల తాగునీటి అవసరాలకు రెండు నెలల కాలానికి (సాగర్‌కు వరదలు వచ్చే సమయం వరకు) 14 టీఎంసీలు నీరు అవసరం. ప్రస్తుతం సాగర్‌లో 3టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉంది. ఈ రెండు నెలలు రెండు తెలు గు రాష్ట్రాలతో పాటు, జంటనగరాలకు తాగునీటికి ఇబ్బందులు కలగకుండా ఉండాలం టే సాగర్ నుంచి డెడ్‌స్టోరేజీకి దిగువకు మరో 10 అడుగుల(500 అడుగులు వరకు) వరకు నీటిని తీసుకోవాల్సి ఉంటుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. కేఆర్ఎంబీ గత నెలలో 20వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల తాగు నీటి అవసరాలకు సాగర్ నుంచి 505 అడుగుల వరకు నీటిని తీసుకోవాలని సూచించింది. ఏపీ కి కుడి కాల్వ ద్వారా 4టీఎంసీలు, తెలంగాణకు ఎడమ కాల్వ పరిధిలో గ్రామాలతో పాటు జంటనగరాల తాగునీటి అవసరాలకు 10 టీఎంసీల నీటిని కేటాయించింది. ఏపీకి

- మిగతా 7వ పేజీలో..



సాగర్ ప్రాజెక్టు



నైరుతి రాగం

మృగశిర కార్తెలోనూ జాడలేని వానలు
మే నెలాఖరులో ఆడపాదడపా కురిసిన వర్షంతోనే సరి

గతంలో ఎన్నడూ లేని విధంగా మే మూడో, నాలుగో వారంలో వాతావరణ చల్లబడటం, అక్కడక్కడ వర్షాలు కురియడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. వాతావరణశాఖ సైతం ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంతో పాటు జిల్లాకు చేరుతాయని ప్రకటించింది. ఆ తరువాత నైరుతి రుతుపవనాలు శృతి తప్పాయి. భిన్నమైన వాతావరణం ఏర్పడటం తో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

- (ఆంధ్రజ్యోతి, నల్లగొండ)

ఉమ్మడి జిల్లాలో మే నెలలో కురిసిన వర్షాలతో రైతులు వేసవి దుక్కులు దున్నారు. ఒక్క నల్లగొండ జిల్లాలో సుమారు 6,500 ఎకరాల్లో రైతులు పత్తి విత్తనాలు విత్తారు. ప్రస్తుతం అవి మాడిపోయే దశలో ఉన్నాయి. వాస్తవానికి నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారం నుంచి ప్రారంభం కావాల్సి ఉం ది.మృగశిర కార్తె వచ్చి రెండు రోజులైనా చినుకు జాడ లేదు. నల్లగొండ జిల్లా లో మఠ్రిగూడ మండలంలో తప్ప మిగతా ఏ ప్రాంతంలో కూడా సరిగా వర్షాలు పడలేదు. ఈ ఏడాదిలో రుతుపవనాలు ముందుగానే రావడం వల్ల మం చి వర్షాలు నమోదవుతాయని, ఇవి వ్యవసాయానికి చాల ఉపయోగపడుతాయని వ్యవసాయశాఖ సైతం అంచనా వేసింది. మే నెలాఖరులో 38డిగ్రీల

- మిగతా 7వ పేజీలో..

మూసీ ప్రాజెక్టుకు జలకళ

పూర్తిస్థాయి నీటిమట్టానికి నాలుగు అడుగుల దూరం

కేతేపల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్ద నీటి వనరుగా ఉన్న మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువకు వచ్చింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వచ్చే వరదతో ప్రాజెక్టు నీటిమట్టం రోజు రోజుకూ పెరుగుతోంది. మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 645అడుగులు (4.46టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 640.50అడుగుల (3.33టీఎంసీలు)కు చేరింది. నిరంతరం వస్తున్న వరదతో ఎగువ నుంచి 492 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. గత ఏడాది ఇదే సమయానికి ప్రాజెక్టు నీటిమట్టం 637.30 అడుగులు (257టీఎంసీ)గా ఉండగా, ఇన్‌ఫ్లో 764క్యూసెక్కులుగా ఉంది. ప్రస్తుతం వస్తున్న ఇన్‌ఫ్లో ఇలాగే కొనసాగితే కొద్దిరోజుల్లోనే మరో నాలుగు అడుగుల మేర నీరు చేరి మూసీ పూరిస్థాయి నీటిమట్టాన్ని అందుకుంటుంది. వేసవి ఎండలు మండే ఏప్రిల్, మే నెలల్లో మూసీ ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. 15రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలతో ఎగువ నుంచి క్రమం తప్పకుండా వరద మూసీ ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది. దీంతో వానాకాలం ప్రారంభంలోనే ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టానికి చేరువకు వచ్చింది.



మూసీ ప్రాజెక్టు

ఆర్థికభారం లేకుండా
ఇందిర సౌర గిరి జలవికాసం

కలెక్టర్ ఇలా త్రిపాఠి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): రైతుపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఇందిర సౌర గిరి జలవికాస పథకం ఉపయోగపడుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఇందిరా సౌర గిరి జల వికాస పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గతంలో ఈ పథకాన్ని ఇందిర జలప్రభ, తదితర పేర్లతో అటవీ ప్రాంతంలోని గిరిజన రైతులకు అమలు చేశారని, అయితే విద్యుత్ ద్వారా బోర్లతో సాగునీటిని అందించే పద్ధతి ఉండేదని, ఇందిర సౌర గిరి జల వికాస పథకం కింద రైతులకు ఇలాంటి ఇబ్బందులను తొలగించడం, ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ ఇందిర సౌర గిరి జల వికాస పథకం దోహదపడుతుందని తెలిపారు. దేవరకొండ, మిర్యాలగూడ తదితర గిరిజన ప్రాంతాల్లోని 14 మండలాల్లో ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఆర్జీఐ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఈసీఐఎల్ ద్వారా దివ్యాంగులకు పంపిణీ చేయనున్న మోటార్ బ్యాటరీ సైకిళ్లు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై.అశోక్‌రెడ్డి, డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్ ఉన్నారు.

నేటినుంచి అమ్మమాట.. అంగన్‌వాడీ బాట

నల్లగొండ: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మూడు సంవత్సరాలలోపు పిల్లలను బడిలో చేర్పిం చే కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యులను చేయాలన్నారు. అంగన్‌వాడీ ఆవరణను శుభ్రంగా ఉంచాలన్నారు. 10వ తేదీన పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని, 11న ఇంటింటికీ తిరిగి పిల్లలను గుర్తించాలన్నారు. తల్లిదండ్రులకు పాఠశాలలకు పూర్వ విద్య గురించి అంగన్‌వాడీ కార్యక్రమాల గురించి తెలియజేయాలన్నారు. 12 నుంచి 16 వరకు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో కిచెన్ గార్డెన్‌లను అభివృద్ధి చేయాలని, 17న సా మూహిక అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించాలన్నారు.

తల తాకట్టుపెట్టయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి

మిర్యాలగూడ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉత్తర్వు పత్రాలను శాసనమండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు విడతల్లో రాష్ట్రంలో 20లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. తొలివిడతగా నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.5లక్షల ఇల్లు మంజూరు చేశామన్నారు. లబ్ధిదారులు ఎంత త్వరగా ఇంటిని నిర్మించుకుంటే అంత త్వరగా నాలుగు విడతల్లో రూ.5లక్షలు మంజూరు చేస్తామని 400 నుంచి 600 చదరపు అడుగుల్లో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో 98,600 ఇళ్ల నిర్మాణం చేపట్టి 30వేల ఇళ్లను అసంపూర్తిగా వదిలేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో పైలెట్ ప్రాజెక్టు గ్రామాల్లో 30వేల ఇళ్లను నిర్మించిందని, వారం పది రోజుల్లో వాటి గృహప్రవేశం చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సాదాబైనామాల దరఖాస్తులు 9.25లక్షలు పెండింగ్‌లో వున్నాయని, వాటిని భూభారతిలో పరిష్కరిస్తామన్నారు. 10,956 రెవెన్యూ గ్రామాల్లో గ్రామపాలనాధికారులను నియమించనున్నట్లు తెలిపారు.

చాలా ఏళ్లకు పేదలు ఇళ్లు వస్తున్నాయి : మండలి చైర్మన్ గుత్తా

రాష్ట్రంలో పేదలకు చాలా ఏళ్లకు ఇళ్లు వస్తున్నాయని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్రంలో 18 లక్షల దరఖాస్తులు రాగా, 16.50లక్షల ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నా రు.తొలివిడతలో ప్రతీ నియోజకవర్గానికి 3,500ఇళ్లు మంజూరు చేసిందన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్, వెంకట్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ఆర్

ఎడమకాల్వ మరమ్మతులకు రూ.7కోట్లు: మంత్రి ఉత్తమ్

సాగర్ ఎడమకాల్వ మరమ్మతులకు రూ.7కోట్లు మంజూరు చేసినట్లు నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి 30టీఎంసీల ద్వారా ఉమ్మడి జిల్లాలో 3.5లక్షల ఎకరాలకు నీరందిస్తామన్నారు. కృష్ణా జలాల్లో రాష్ట్రం వాటా కోసం పోరాడతామన్నారు. గత వానాకాలం, యాసంగిలో 280 లక్షల మెట్రిక్‌టన్నులు ధాన్యాన్ని పండించిన రాష్ట్రం దేశంలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు.

ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు : మంత్రి కోమటిరెడ్డి

ఆర్థిక ఇబ్బందులున్నా ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం చెప్పినవే కాకుండా చెప్పవని కూడా పేదలకు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలాత్రిపాఠి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్, ఎమ్మెల్యే వీరేశం, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



ముందే దిగుబడి..
ఎక్కువ రాబడి

- అధిక సాంద్రత పత్తిసాగుకు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం
- ఎకరాకు రూ.ఐదు వేల సబ్సిడీ
- సన్న, చిన్నకారు రైతులకే అవకాశం

6

ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రాన్ని విద్యా సంస్థలకు నెలవుగా మార్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. హైదరాబాద్ నగరానికి అతి చేరువలో ఆధ్యాత్మిక క్షేత్రంగా, తెలంగాణ తిరుపతిగా అద్భుతమైన ఆలయంగా రూపుదిద్దుకున్న మహిమాన్విత స్వయంభు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో అంతర్జాతీయస్థాయి విద్యా సంస్థలు నెలకొల్పాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

- (ఆంధ్రజ్యోతి,యాదాద్రి)



ఆధ్యాత్మిక క్షేత్రంలో
విద్యా సుగంధం

- సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం
- యాదగిరిగుట్టలో ఇప్పటికే మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రి, వేద పాఠశాలల నిర్మాణాలు
- రానున్న రోజుల్లో ప్రముఖ విద్యా సంస్థలను ఏర్పాటుచేసే యోచన

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తరహాలో యాదగిరిగుట్టకు త్వరలో వైటీడీ (యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్) బోర్డు ఏర్పాటు కానుందని, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తరహాలో ఇక్కడ నిర్మించే వైద్య కళాశాలను యూనివర్సిటీ స్థాయికి పెంచుతామని, ఈ ప్రాంతంలో దేశంలోనే గుర్తింపు పొందిన విద్యాసంస్థలను ఏర్పాటు చేసేలా తీర్చిదిద్దుతామని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్మితమైన యాదగిరిగుట్ట క్షేత్రంలో భవిష్యత్‌లో యూనివర్సిటీతో పాటు ప్రముఖ విద్యా సంస్థలతో కళకళలాడేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తోంది. అయితే ఇప్పటికే యాదగిరిగుట్టలో ప్రభుత్వ వైద్యకళాశాల, 100 పడకల జనరల్ ఆస్పత్రితోపాటు వేదపాఠశాలను నిర్మిస్తోంది. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయానికి అనుబంధంగా జరిగే నిర్మాణాలు ఆధ్యాత్మిక శోభ విలసిల్లేలా అత్యంత వైభవంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వం వైటీడీఏకు మొత్తం 2,457ఎకరాల భూమిని రెవెన్యూశాఖ పూర్తిస్థాయిలో అప్పగిస్తుందని, దాని నిర్వహణను వైటీడీఏ అధికారులు చూసుకోవాలని ప్రకటించింది. ప్రభుత్వ పరిధిలోని భూములపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించి, ఏప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్న అంశంపై చర్చించనున్నారు.

నాలుగు వైపులా రహదారులకు అనుసంధానంగా కూడళ్లు..

దేశంలోనే అద్భుత ఆలయంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని తిరుమల స్థాయిలో ప్రాచీన శిల్ప కళా రీతులతో అబ్బుర పరిచేలా నిర్మించారు. అంతర్జాతీయ ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి నలువైపులా రహదారులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఏదైనా యూనివర్సిటీ, ప్రముఖ విద్యాసంస్థలు నెలకొల్పిన పక్షంలో కొత్తగా రహదారులు నిర్మించాల్సిన అవసరం లేదు. నారసింహుడు కొలువైన కొండ చుట్టూ నాలుగు వరుసల రహదారిని నిర్మించారు. కొండ చుట్టూ ఆరు కిలోమీటర్ల రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. స్వామివారికి గిరిప్రదక్షిణ మొక్కు తీర్చడానికి గిరి ప్రదక్షిణ రోడ్డుతో పాటు నలువైపుల నుంచి క్షేత్రాన్ని చేరుకునేలా భక్తులకు మెరుగైన రవాణా సదుపాయాలకు అనుగుణంగా 165 అడుగుల వెడల్పు, 5.18 కి.మీ పొడవుతో రింగ్ రోడ్డును రూ.143కోట్ల అంచనాతో నిర్మించారు.

వైద్యకళాశాల, జనరల్ ఆస్పత్రి

యాదగిరిగుట్టకు 100 పడకల ఆస్పత్రి మంజూరైంది. ఇప్పటికే ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024-25 నుంచి తరగతులు ప్రారంభమయ్యాయి. దాతర్‌పల్లిలో వైద్య కళాశాలతోపాటు జనరల్ ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

గుట్టకు వేద పాఠశాల

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో వేద పాఠశాలను నిర్మించనున్నారు. యాదగిరిగుట్టకు పక్కనే ఉన్న పెద్దగుట్ట టెంపుల్‌సిటీ స్థలంలో దీన్ని నిర్మించనున్నారు. అందుకోసం 15ఎకరాల స్థలం ప్రభుత్వం కేటాయించింది. వేదపాఠశాల నిర్మాణానికి రూ.43.79కోట్లు మంజూరు చేసింది. ఆశ్రమం తరహాలో వేద పాఠశాలను మూడు దశలో నిర్మించనున్నారు. మొదటిదశలో రూ.10కోట్లు ఖర్చు చేయనున్నారు. రెండో దశకు రూ.23.79 కోట్లు నిధులు కేటాయించారు. తమిళనాడులోని శ్రీకంచి కామకోటి పీఠం, కాంచీపురం శృంగేరి పీఠం ఆధ్వర్యంలో వేద పాఠశాలను నిర్వహించనున్నారు. 2027నాటికి వేద పాఠశాల భవనాన్ని పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేయాలి

ఎస్పీ శరత్ చంద్రపవార్



నల్లగొండ టౌన్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలని ఎస్పీ శరత్ చంద్రపవార్ కోరారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించాలన్నారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

టీటీసీ అభ్యర్థుల ధ్రువీకరణపత్రాల పరిశీలన

నల్లగొండ టౌన్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని డైట్ కళాశాలలో టీటీసీకి ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన సోమవారం ప్రారంభమైంది. ప్రభుత్వ డైట్‌లో 100 సీట్లు, ప్రైవేట్ ఉపాధ్యాయ ట్రైనింగ్ కళాశాలలో 350 సీట్లు మొత్తం 450 సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహించి భర్తీ చేయనున్నారు. ఈ ప్రక్రియ ఈ నెల చివరి వరకు కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కానుగల నరసింహ తెలిపారు.



ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

కుక్కదాడిలో బాలుడు, కోతుల దాడిలో వృద్ధుడికి గాయాలు


కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన మాన్విత్

నేరేడుచర్ల, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని చింతబండలో కుక్క దాడిలో బాలుడి తీవ్రంగా గాయపడ్డాడు. తన నివాసం వద్ద ఉన్న రాయిరాల మాన్విత్(8)పై కుక్క దాడి చేసి కాలిపై కరవడంతో గాయమై తీవ్ర రక్తస్రావమైంది. వెంటనే నేరేడుచర్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా, ప్రాథమిక చికిత్స అనంతరం 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నాడు. పట్టణంలో విపరీతంగా కుక్కల బెడద ఉందని, వెంటనే నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.

పాలడుగులో...

మోత్కూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో కోతుల దాడిలో వృద్ధుడు గాయపడ్డాడు. గ్రామానికి చెందిన కొంపెల్లి భిక్షం సోమవారం ఉదయం బ్రెడ్ కొనుగోలు చేసేందుకు ఇంటి తలుపులు వేయకుండా దుకాణం వద్దకు వెళ్లాడు. దీంతో ఇంట్లోకి చొరబడిన కోతులు దుకాణం నుంచి వచ్చిన భిక్షం చేతిలోని బ్రెడ్ కోసం దాడి చేశాయి. అతను వాటి బారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుండగానే 20, 30 కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. వాటిని తరిమేసి ఇంటి వెనకకు వెళ్లగా మరోసారి దాడి చేయబోయాయి కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారు వచ్చి వాటిని తరిమేశారు. తీవ్రంగా గాయపడిన భిక్షంను మోత్కూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లగా అక్కడ ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి పంపించారు.

లారీ ఢీకొని రైతు మృతి


నర్సిరెడ్డి(ఫైల్‌ఫొటో)

వలిగొండ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొన్న ఘటనలో తీవ్రగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ ఎస్‌ఐ యుగేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముద్దాపురం గ్రామానికి చెందిన సోలిపురం నర్సిరెడ్డి(55) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం పొలం పనులు ముగించుకొని నడుచుకుంటూ ఇంటి వెళ్తుండగా వెనక నుంచి లారీ అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నర్సిరెడ్డికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ, అదే రోజు రాత్రి మృతి చెందాడు. నర్సిరెడ్డి కుమారుడు నరేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వందేభారత్ రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి

ఆలేరు / ఆలేరు రూరల్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావు సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 11.50 గంటలకు ఆలేరు రైల్వేస్టేషన్ పరిధిలో 262/19 కిలోమీటరు వద్ద ఓ వ్యక్తి రైలు పట్టాలు దాటి వెళ్లేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో సికింద్రాబాద్ నుంచి న్యూఢిల్లీ వెళ్తున్న వందేభారత్ రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భువనగిరి రైల్వేపోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ కృష్ణారావు సంఘటనా స్థలానికి చేరుకుని శవపంచనామ అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడికి 55 ఏళ్లు కలిగి, మృతదేహంపై ఎరుపు, తెలుపు రంగు గల టీషర్టు ఉండగా, తెలుపు, నలుపు రంగ తలవెంట్రుకలు కలిగి ఉన్నాడని హెడ్‌కానిస్టేబుల్ కృష్ణారావు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు భువనగిరి రైల్వేపోలీస్‌స్టేషన్‌ను, 9848222169 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు. గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పాముకాటుకు గురై వృద్ధురాలు..

వలిగొండ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : పాముకాటుకు గురైన వృద్ధురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గురునాథ్‌పల్లి గ్రామానికి చెందిన తోట జయమ్మ(65) ఆదివారం రాత్రి ఇంటి ఆరుబయట నిద్రించగా పాము కాటు వేసింది. వెంటనే గమనించిన కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. బాధితురాలి కుటుంబసభ్యుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ యుగేందర్‌గౌడ్ తెలిపారు.

పెట్రోల్‌కు బదులు నీళ్లు వచ్చాయని నిరసన

చౌటుప్పల్ రూరల్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి శివారులోని ఓ పెట్రోల్‌బంక్‌లో పెట్రోల్‌కు బదులు నీళ్లు వచ్చాయని సోమవారం ఓ వినియోగదారుడు నిరసనకు దిగాడు. చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన కరుణాకర్‌రెడ్డి బైక్‌లో పెట్రోల్ కొట్టించాడు. పెట్రోల్‌కు బదులు నీళ్లు రావడం గమనించాడు. రెండోసారి పెట్రోల్ కొట్టించగా అప్పుడు కూడా నీళ్లు వచ్చాయి. దీంతో బంక్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగాడు.ఈ ఘటనపై పెట్రోల్‌పై జిల్లా పౌరసరఫరాల అధికారులకు ఫిర్యాదుచేశారు. శాంపిల్ పెట్రోల్ వినియోగదారులు సేకరించారు. కల్తీ పెట్రోల్ వినియోగిస్తున్న బంక్ యజమానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పర్వతారోహకుడు రాకేష్ మృతదేహానికి నేడు అంత్యక్రియలు

భువనగిరి టౌన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి):ఎవరెస్ట్ బేస్ క్యాంప్(ఈబీసీ) ట్రెక్కింగ్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో నేపాల్ రాజధాని కాఠ్మండులో గుండెపోటుతో మృతి చెందిన తెలంగాణ పర్వతారోహకుడు బలమూర్ రాఘవేంద్ర ఆలియాస్ రాకేష్ మృతదేహానికి నేడు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి కేంద్రంగా పర్వతారోహణ రంగంలో పనిచేస్తున్న ట్రాన్సెండ్ అకాడమీ ఆఫ్ రాక్‌క్లైంబింగ్ మేనేజర్‌గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. నేపాల్ నుంచి తీసుకువస్తున్న రాకేష్ మృతదేహం సోమవారం అర్ధరాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనుంది. రోడ్డుమార్గంలో అతడి స్వస్థలం వనపర్తి జిల్లా కొత్తకోటకు తరలించి మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

రైతులకు నాణ్యమైన
విత్తనాలు అందించాలి



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

సూర్యాపేట(కలెక్టరేట్), జూన్ 9 (ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్‌లో రైతులు పంటలు సాగు చేసేందుకు వారికి అవసరమైన నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం అందించాలని ఏఐకేఎంఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్ కోరారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజన్ ప్రారంభం కాగానే నకిలీ విత్తనాల విక్రయాలు సాగుతున్నాయని తెలిపారు. పలు కార్పొరేట్ కంపెనీలు గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తున్నారని అన్నారు. నాణ్యత లేని విత్తనాలు సాగు చేసి దిగుబడి సరిగా రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సాగు చేసే పంటలకు సరిపడా యూరియా నిల్వ లేదని వెంటనే సరిపడా విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఎస్సారెస్పీ కాల్వలకు మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. రైతులకు బ్యాంకర్లు పంట రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ రాంబాబుకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటరెడ్డి, దాసరి శ్రీను, గంట నాగయ్య, కే సైదులు, సోమయ్య, ఉదయగిరి, ధర్మాజీ, నర్సిరెడ్డి, మారయ్య, గాంధీ, గిరిబాబు, వీరన్న, వీరునాయక్, శ్రీను తదితరులు ఉన్నారు.

ముందే దిగుబడి.. అధిక రాబడి



- అధిక సాంద్రత పత్తి సాగుకు కేంద్రం ప్రోత్సాహం
- ఎకరాకు రూ.ఐదు వేల సబ్సిడీ
- సన్నచిన్నకారు రైతులకే అవకాశం
- జిల్లాలో 250 ఎకరాల ఎంపికకు కసరత్తు

రైతులకు ఖర్చు తగ్గించి, లాభాల బాటలో నడిపించడానికి కేంద్ర ప్రభుత్వం అధిక సాంద్రత పత్తి సాగు చేయాలని సూచిస్తోంది. అందుకు రైతులను ప్రోత్సహించడానికి ఎకరాకు రూ.5 వేలు సబ్సిడీ ఇస్తోంది. అధిక సాంద్రత పత్తి సాగుతో ఖర్చు తగ్గడంతో పాటు నెల రోజుల ముందుగానే దిగుబడి ఎక్కువగా వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 20 23-24 నుంచి కేంద్ర ప్రభుత్వం అధిక సాంద్రత పత్తి సాగు పథకాన్ని చేపట్టినా పెద్దగా రైతుల చెంతకు చేరలేదు. ఈ పర్యాయం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అమలుకు శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

అధిక సాంద్రత పత్తి సాగుకు సబ్సిడీ పొందడానికి ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు మాత్రమే అర్హులు. ఒక్కో రైతు ఒక ఎకరం నుంచి ఐదెకరాల వరకు పత్తి వేయవచ్చు. ఎకరాకు రూ.5 వేల చొప్పున సబ్సిడీ లభిస్తోంది. సబ్సిడీ డబ్బు నేరుగా రైతుల ఖాతాలో జమవుతోంది. అధిక సాంద్రత పత్తి సాగుకు ఎర్ర నేలలు అనుకూలం. అయితే రెండేళ్లుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్కడక్కడ ఒకరిద్దరు సాగు చేసినా, వారు ఆలస్యంగా సాగు చేయడం, ఆ తర్వాత చేను సంరక్షణను పట్టించుకోకపోవడంతో ఆశించిన దిగుబడులు రాక మిగతా రైతులు ఆసక్తిచూపడం లేదని తెలుస్తోంది. సకాలంలో సాగు చేస్తే ప్రభుత్వం అందించే సబ్సిడీ వస్తుందని, అధిక దిగుబడి కూడా వస్తుందని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ పర్యాయం మూడు జిల్లాల్లో సాగుకు వ్యవసాయాధికారులతో పాటు శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు.

విత్తే విధానం

ఈ సాగులో నిర్దేశించిన విత్తనాన్నే వాడాలి. రాశి కంపెనీ వారి ఆర్‌సీహెచ్-929, ఆర్‌సీహెచ్-971 (స్విఫ్ట్) అనే హైబ్రీడ్ రకాలు వాడాలని, వరుసకు వరుసకు మధ్య మూడు అడుగులు, మొక్కకు మొక్కకు మధ్య అర అడుగు దూరం ఉండేలా విత్తనాలు విత్తాలి. ఎకరాకు ఆరు ప్యాకెట్ల విత్తనాలు అవసరమవుతాయి. వరుసల మధ్య మూడు అడుగులు, మొక్కల మధ్య అడుగు దూరం ఉండేలా విత్తాలి. ఎకరాకు 4 నాలుగు ప్యాకెట్ల విత్తనం అవసరమవుతాయని శాస్త్రవేత్తలు తెలిపారు.

ఉమ్మడి జిల్లాలో 2,062 ఎకరాల్లో సాగుకు అవకాశం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధిక సాంద్రత పత్తి సాగుకు పరిమిత సంఖ్యలో కేంద్ర ప్రభుత్వం అవకాశం ఇస్తోంది. కేవలం వానాకాలం సీజన్‌కు మాత్రమే సబ్సిడీని అందిస్తోంది. ఈ క్రమంలో యాదాద్రిభువనగిరి జిల్లాలో సబ్సిడీపై అధిక సాంద్రత పత్తి సాగు చేయడానికి 250 ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 1,625, సూర్యాపేట జిల్లాలో 187 ఎకరాల్లో మాత్రమే వేయడానికి అవకాశం ఇచ్చినట్లు సమాచారం. మొత్తం 2,062 ఎకరాల్లో మాత్రమే అధిక సాంద్రత పత్తి సాగుకు అవకాశం కల్పించారు. సన్న, చిన్నకారు రైతులు మాత్రమే ఈ సాగు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏరువాక శాస్త్రవేత్తలు తెలిపారు.

ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికే...



యాదాద్రిభువనగిరి జిల్లాలో సబ్సిడీపై అధిక సాంద్రత పత్తి సాగు చేయడానికి 250 ఎకరాలకే ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వరుసగా 250 ఎకరాలు పూర్తయ్యే వరకు ఎవరు ముందుగా దరఖాస్తు చేసుకుంటే వారికే అవకాశం ఇస్తాం. ఆసక్తి ఉన్న రైతులు నేరుగా గాని, వాట్సాప్ నంబరుకు గాని దరఖాస్తు, భూమి పాస్ పుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు పంపి వారి పేరు నమోదు చేసుకోవాలి. ఇతర వివరాలకు 9989623815, 8332970255 నంబర్లలో సంప్రదించవచ్చు.

- డాక్టర్ బీ.అనిల్‌కుమార్, ఏరువాక శాస్త్రవేత్త, భువనగిరి

ఖర్చు తక్కువ... దిగుబడి ఎక్కువ

అధిక సాంద్రత పత్తిసాగును ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తారు. దశలవారీ గా పత్తి తీయాల్సిన(ఏరాల్సిన) అవసరం లేకుండా ఒకే సారి తీయడంతోనే పత్తి ఏరివేత పూర్తవుతోంది. దీంతో కూలి డబ్బులు కూడా గణనీయంగా తగ్గుతాయి. దిగుబడి కూడా ఎక్కువగా వస్తోంది. సాధారణ సాగులో ఐదు నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తే అధికసాంద్రత పత్తి సాగులో 10 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఇదిలా ఉండగా పత్తి పంట కాల వ్యవధి ఏడు నెలలు కాగా అధిక సాంద్రత పత్తి సాగు కాల వ్యవధి నెల రోజుల ముందే పూర్తవుతుందని, దీంతో గులాబీ, కాయతొలుచు పురుగు వంటి చీడపీడలు సోకే అవకాశం లేదంటున్నారు. దీంతో అటు పంట నష్టం తగ్గడంతో పాటు ఒకే సారి పంట ఏరివేత ఉంటుండటం రైతులకు కలిసివచ్చే అంశాలను శాస్త్రవేత్తలు తెలిపారు.

అక్రమంగా నియమించిన సిబ్బందిని తొలగించాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

నల్లగొండ టౌన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని బీసీ గురుకులల్లో అక్రమమార్గంలో కనీస విద్యార్హతలు లేకుండా హైదరాబాదులోని వీ ఎల్ మార్కెటింగ్ ఏజెన్సీ ద్వారా నియమించిన ల్యాబ్ అటెండర్లు, అటెండర్లను తక్షణమే తొలగించి, బీసీ గురుకులాల ఆర్‌సీవోపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని అన్ని బీసీ గురుకులాల్లో ల్యాబ్ అటెండర్ ఉద్యోగానికి ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూపు చదివి ఉండాల్సి ఉన్నా కనీసం అర్హత లేకుండా 10వ తరగతి చదవని వ్యక్తులకు కూడా ల్యాబ్ అటెండర్‌గా, అటెండర్లుగా హైదరాబాదులోని వీఎల్ మార్కెటింగ్ ఏజెన్సీ ద్వారా నియమించారని ఆరోపించారు. తక్షణమే వారిని తొలగించాలని కలెక్టర్‌ను కోరారు. ఒకవైపు డిగ్రీ చదివి నిరుద్యోగులు పట్టా సర్టిఫికెట్ తీసుకొని రోడ్లమీద తిరుగుతుంటే అర్హతలేని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం వల్ల విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా కలెక్టర్ ఎంపిక చేసిన ఏజెన్సీని పక్కనపెట్టి హైదరాబాదులో ఉండి, జిల్లాకి సంబంధం లేని వీఎల్ మార్కెటింగ్ ఏజెన్సీ ద్వారా ఉద్యోగాలు ఇవ్వడంలో భారీ కుట్ర దాగుందని ఆరోపించారు. తక్షణమే అక్రమ ఏజెన్సీ ద్వారా వచ్చిన అర్హత లేని వారిని తక్షణమే తొలగించి నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీసీ సంఘం నాయకులు మార్గం సతీష్‌కుమార్, గడగోజు విజయకుమార్, దీకొండ నవీన్, రాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

జీపీఈఏ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా వెంకన్న


సట్టు వెంకన్న, మేడబోయిన నర్సింహ, వడ్లకొండ నగేష్

శాలిగౌరారం, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్(జీపీఈఏ) రాష్ట్ర కార్యవర్గంలో నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలానికి చెందిన ముగ్గురికి పదవులు లభించాయి. హైదరాబాద్‌లో యూనియన్ రాష్ట్ర సమావేశంలో కార్యవర్గం ఎన్నిక జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సట్టు వెంకన్న(వల్లాల), రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మేడబోయిన నర్సింహ(జాలోనిగూడెం), ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వడ్లకొండ నగేష్(తిరుమలరాయినిగూడెం) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించమంటే అరెస్టులా?: సీపీఎం

నల్లగొండ రూరల్, జూన్ 9(ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలు పరిష్కరించమంటే ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడమేమిటని సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డబుల్ బెడ్‌రూం సాధన సమితి కన్వీనర్ అవుట రవిందర్ ప్రశ్నించారు. ప్రజాసంఘాల నాయకులను సోమవారం అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపికచేసిన డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని గతంలో ఆందోళన చేశామన్నారు. సోమవారం ఏ కార్యక్రమాలు లేకున్నా తమను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వరుస చోరీలతో బెంబేలు


చింతపల్లిలో చోరీ జరిగిన ఇంట్లో ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు(ఫైల్)

చింతపల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : పగలు లేదు, రాత్రీ లేదా తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. దీంతో ప్రజలకు కంటి మీద కునుకులేకుండా పోతోంది. సొంత పనుల కోసం బయటకు వెళ్లి వచ్చేసరికి ఏంజరుగుతుందోనన్న భయాందోళనకు గురవుతున్నారు. నాగార్జునసాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై చింతపల్లి మండలం ఉండటంతో పాటు రెండు జిల్లాల కూడలి కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడ తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. ఈ చోరీలు పట్టపగలు కూడా జరుగుతుండటం మరింత ఆందోళనకు గురిచేస్తోందని స్థానికులు వాపోతున్నారు.

పోలీసుసేష్టన్‌కు కూతవేటు దూరంలోని ఇంట్లోనూ చోరీ జరగడం వారికి సవాలుగా మారింది. రూ.లక్షల విలువైన ఆభరణాలు చోరీకి గురికావడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. చోరీకి గురైన ఆభరణాలు నెలల తరబడి రికవరీ పూర్తిస్థాయిలో లేకపోవడంతో బాధితులను ఆవేదనకు గురిచేస్తోంది.

చోరీలివే...

- 2024 డిసెంబరు 31 మండలంలోని రాజ్యానాయక్‌తండాలోని వడ్త్య భాషనాయక్ ఇంట్లో 8 తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి ఆభరణాలు రూ.1.50 లక్షల నగదును ఎత్తుకెళ్లారు.
- 2025 మే 7న చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కుక్కడాల వెంకన్న ఇంట్లో పట్టపగలే నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు, రూ.లక్ష నగదును చోరీ చేశారు.
- మే 7న మండల కేంద్రానికి చెందిన పాల్వాయి నిరంజన్ ఇంట్లో మధ్యాహ్నం వెండి ఆభరణాలు, నగదును తీసుకెళ్లారు.
- మే 10న చింతపల్లిలోని దుర్గావైన్స్‌లో రూ.15 వేల విలువైన మద్యం సీసాలను తీసుకెళ్లారు.

చోరీల నివారణకు చర్యలు తీసుకుంటాం



గ్రామాల్లో దొంగతనాల నివారణకు మరింత పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి నివారణ చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు ఆభరణాలను బ్యాంకులో భద్రపరుచుకోవాలి. ఇతర గ్రామాలకు వెళ్లే ముందుగా పోలీసులకు సమాచారమివ్వాలి. గతంలో చోరీలకు పాల్పడిన వ్యక్తులను, అనుమానితులను సీసీ కెమెరాల ద్వారా గుర్తించాం.గ్రామాల్లో అనుమానాస్పద స్థితిలో ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ప్రజలు సహకరిస్తే దొంగతనాల నివారణ మరింత సులవవుతుంది.

ఎం.రామ్మూర్తి, ఎస్‌ఐ, చింతపల్లి

వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం

సూర్యాపేట జిల్లాలో అటవీశాతాన్ని పెంచేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే వనమహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది 59 లక్షలకు పైగా వివిధ రకాల మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఏపుగా పెరిగిన మొక్కలను నాటాలని సూచించారు. దీంతో ఈసారి మరింత పకడ్బందీగా మొక్కలను నాటి సంరక్షించడానికి చర్యలు తీసుకున్నారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట(కలెక్టరేట్)



ఈ ఏడాది వనమహోత్సవం కోసం అధికారులు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. గతంలో నాటిన మొక్కలు ఆశాజనకంగా పెరగకపోవడంతో ఈసారి పకడ్బందీగా చర్యలు చేపట్టనున్నారు. మొక్కల సంరక్షణ పక్కాగా చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు. గ్రామాల్లోని నర్సరీల్లో పెంచిన మొక్కలను కావాల్సిన ప్రాంతాలకు తరలించి నాటించడానికి వివిధ శాఖల అధికారులు ప్రణాళికలను తయారుచేస్తున్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతలను గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు, పట్టణాల్లో అయితే మహిళా సంఘాలకు అప్పగించనున్నారు.

480 నర్సరీల్లో మొక్కల పెంపకం

జిల్లాలో ఈ ఏడాది వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో 59 లక్షలకు పైగా మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అందుకోసం అటవీశాఖ ఆధ్వర్యంలో ఐదు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 475 నర్సరీలను ఇప్పటికే ఏర్పాటుచేసి 40.47లక్షల మొక్కలను పెంచుతున్నారు. జిల్లాలో ఉన్న ప్రతీ కుటుంబానికి మొక్కలను పంపిణీ చేయాలని అధికార యంత్రాంగం భావిస్తోంది. గతంలో మాదిరిగానే పండ్ల మొక్కల(జామ, నిమ్మ, ఉసిరి, సీతాఫలం, అల్లనేరేడు)తో పాటు ఔషధ మొక్కలను పంపిణీ చేయడం కోసం జిల్లా అధికార యంత్రాంగం సిద్ధం చేస్తోంది. జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఇందుకోసం జిల్లా ఉన్నత స్థాయి అధికారులతో పాటుగా ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఆయా స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువజన సంఘాలు, ప్రజల సహకారంతో వివిధ ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామ పంచాయతీ చెరువుల కట్టలపై, ఖాళీ స్థలాల్లో ఈత, ఖర్జూర మొక్కలను నాటడం కోసం నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేసుకున్నారు. వ్యవసాయ భూముల్లో, గట్లపైన టేకు, సుబాబుల్, యూకలిప్టస్, ఈత, ఖర్జూర, వంటి మొక్కలను నాటనుండగా, ఖాళీ స్థలాలు, గ్రామీణ రోడ్లు, రహదారులకు ఇరువైపులా వేప, కానుగ, వంటి మొక్కలను నాటుతారు.

● త్వరలో మొక్కలు నాటేందుకు చర్యలు



త్వరలో మొక్కలు నాటేందుకు చర్యలు చేపడతాం. ఇప్పటికే వివిధశాఖలకు లక్ష్యాలను కేటాయించాం. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కేవలం ప్రభుత్వమే కాకుండా స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, కళాశాలల్లో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. అటవీ శాతం పెరిగితేనే పర్యావరణాన్ని పరిరక్షించే అవకాశం ఉంటుంది. జిల్లా అంతటా ఒకే రోజు పెద్దఎత్తున ఎక్కువ మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.

తేజస్ నందలాల్ పవార్, కలెక్టర్, సూర్యాపేట జిల్లా

శాఖల వారీగా లక్ష్యాలు

శాఖలు	నాటాల్సిన మొక్కలు (లక్షల్లో)
అటవీశాఖ	4.32
జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ	8.87
విద్యాశాఖ	0.45
రోడ్లు, భవనాల శాఖ	0.50
రవాణాశాఖ	0.06
పంచాయతీరాజ్	1.00
ఇరిగేషన్ శాఖ	2.57
వ్యవసాయ శాఖ	3.83
రెవెన్యూ శాఖ	1.00
ఎక్సైజ్ శాఖ	2.00
మున్సిపాలిటీ	15.53
వైద్య, ఆరోగ్య శాఖ	0.23
పోలీసు శాఖ	0.47
పరిశ్రమల శాఖ	0.60
ఉద్యాన శాఖ	0.38
దేవాదాయ శాఖ	0.60
సాంఘిక, సంక్షేమ శాఖ	0.10
ఎస్టీ సంక్షేమం	0.10
ఎస్సీ సంక్షేమం	0.10
బీసీ సంక్షేమం	0.45
మైనార్టీ సంక్షేమం	0.10
పశుసంవర్ధక శాఖ	0.10
మార్కెటింగ్	0.30
ఆర్టీసీ	0.010

ముందే మేలుకో.. ధ్రువపత్రం తీసుకో

» విద్యాసంస్థల ప్రారంభానికి ముందే దరఖాస్తు చేసుకుంటే మంచిది

» దళారులను నమ్మితే డబ్బులు వృథా » సమయం దగ్గర పడే కొద్దీ హడావిడి



చదువుల కోసం విద్యార్థులు, ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే వారికి ధ్రువీకరణ పత్రాల అవసరం ముందే తెలి సి ఉంటుంది. సమయం దగ్గ ర పడే కొద్దీ హడావిడి పడుతుంటారు. ఇంకేముందీ ప్రభుత్వ కార్యాలయాల వద్ద కు పరుగులు తీయడం పరిపాటిగా మారుతుంది. తొందరగా పని కావాలనే ఉద్దేశంతో డబ్బు పోయినా పర్వాలేద ని దళారులను ఆశ్రయిస్తుంటారు. విద్యార్థులకు అవసరమయ్యే ధ్రువీకరణ పత్రాలు ముందుగానే తీసుకుని దగ్గర ఉంచుకుంటే ఉరుకులు, పరుగులు తీయాల్సిన అవస రం ఉండదు. త్వరలో విద్యాసంస్థలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మీసేవ కేంద్రాల్లో ఇప్పటి నుంచే పత్రాలకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి, చండూరు

ప్రతి ఒక్కరికీ ఆధార్‌కార్డుతో పాటు కుల, ఆదాయ, జనన, నివాస ధ్రువీకరణ పత్రాలు అవసరం. కేంద్ర విద్యాసంస్థలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఓబీసీ ధ్రువీకరణ పత్రం, నాన్ క్రిమిలేయర్ పత్రం కలిగి ఉండాలి. అధికారిక నిబంధనల ప్రకారం ఈ పత్రాలు తీసుకోవాలంటే దరఖాస్తు చేసుకున్న తర్వాత ఏడురోజులు వేచిచూడాలి. అధికారులు ఒకటి, రెండు రోజుల్లోనే అందిస్తున్నారు. అనివార్య కారణాలతో కొంత మందికి పత్రాలు ఆలస్యం కావడంతో వారు సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు. స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ పరిధిలోని కేంద్ర ప్రభుత్వాల ఉద్యోగాల కోసం డొమిసిల్ అనే శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుంది. దీని కోసం ముందుగానే తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. 15 సంవత్సరాలుగా ఏదైనా రాష్ట్రంలో నివసిస్తే డొమిసిల్ ధ్రువీకరణ పత్రం అవసరముంటుంది.

ధ్రువీకరణ పత్రాలు	సమయం రోజులు	రుసుము
కుల,జనన	30	రూ.45
ఈబీసీ	7	రూ.45
ఓబీసీ	30	రూ.45
ఆదాయ	7	రూ.45
ఫ్యామిలీమెంబర్	30	రూ.45
నివాస	7	రూ.45
స్థానికత	30	రూ.45

ముందుగా తీసుకుంటే మంచిది



చదువుల కోసం విద్యార్థులు, ఉద్యోగాల కోసం సిద్ధమయ్యే వారికి కనీసం కొన్ని ధ్రువీకరణ పత్రాలు అవసరముంటాయి. వాటిని ముందస్తుగా తీసుకొని ఉంచుకుంటే అవసరమైనప్పుడు ఎలాంటి హడావుడి ఉండదు. పత్రాల కోసం దళారులను ఆశ్రయించి డబ్బులు వృథా చేసుకోవద్దు.

- కిరణ్మయి, చండూరు తహసీల్దార్

పర్యావరణం

» విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం

» విక్రయాలపై నామమాత్ర దాడులు

» ప్రచారం తప్ప పరిరక్షణ చర్యలు శూన్యం



పర్యావరణాన్ని పరిరక్షించకుంటే భవిష్యత్తులో మానవ మనుగడకే ప్రమాదం. పర్యావరణాన్ని రక్షించుకోవాలని మనం అనేక సందర్భాల్లో ప్రసంగాలు వింటూనే ఉంటాం. అమలు చేయడమే కష్టతరంగా మారుతోంది. పర్యావరణ పరిరక్షణ పేరిట లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తూ ఆర్భాటంగా ప్రచారాలు చేస్తున్నారే తప్ప పరిరక్షణకు చర్యలు మాత్రం తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- (ఆంధ్రజ్యోతి, రామగిరి)

ఒకప్పుడు ఏ ఇంట శుభకార్యం జరిగినా, పండుగ వచ్చినా, అరటి ఆకుల్లోనో.. మర్రి, మోదుగ వంటి విస్తరాకులో భోజనం చేసేవారు. మాంసాహార ప్రియులు మాంసం కొనుగోలుకు వెళితే ఇంటి నుంచి స్టీల్ టిఫిన్ బాక్స్ లాంటివి తీసుకెళ్లే వారు. కూరగాయల కోసం మార్కెట్‌కు వెళితే సంచులు తీసుకెళ్లేవారు. మచ్చుకు కూడా నేడు కన్పించడం లేదు. ప్రస్తుతం అలాంటివి అందుబాటుల్లో ఉన్నా కొందరు ప్లాస్టిక్‌ను ఉపయోగించేవారు కొందరైతే మరికొంతమంది తప్పని పరిస్థితుల్లో ప్లాస్టిక్‌తో తయారైన వస్తువులు వినియోగిస్తున్నారు. రసాయనికంగా తయారవుతున్న ఈ ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తే అనారోగ్యాల బారిన పడతారని వైద్యులు సూచిస్తున్నారు.

జోరుగా పాలిథిన్ కవర్ల విక్రయాలు

నల్లగొండ పట్టణంలో చిన్నవి పెద్దవి కలిసి సుమారు 20 ఫంక్షన్‌హాళ్లు, 10వైన్స్‌కు సంబంధించిన సిట్టింగ్‌లు, 200పైగా హోటల్స్‌తో ఉన్నాయి. ఇంకా ఇతర కార్యక్రమాల సమయాల్లో పెద్దసంఖ్యలో డిస్పోజబుల్ గ్లాసులు, ప్లేట్లు, కవర్లు వంటివి విరివిగా ఉపయోగిస్తున్నారు. వీటిపై పెద్దగా అజమాయిషీ లేకపోవడంతో వినియోగం పెరిగింది. సాధారణ ప్రజలు సైతం కూరగాయల దుకాణాలకు, కిరాణ షాపులకు వెళ్లినప్పుడు కవర్లు వినియోగిస్తున్నారు. ఫంక్షన్‌హాళ్ల వద్ద ఉపయోగించిన గ్లాసులు, విస్తారాకులు నిర్లక్ష్యంగా బయటే పడేస్తున్నారు.

నామమాత్రంగా జరిమానాలు

పట్టణంలో ప్రకాశంబజార్, రామగిరి, దేవరకొండ రోడ్డు,నెహ్రూ గంజ్, హైదరాబాద్ రోడ్డు, మిర్యాలగూడ రోడ్డువంటి ప్రాంతాల్లో పాలిథిన్ కవర్లు, విస్తరాకులు, ప్లాస్టిక్ గ్లాసులు విక్రయించే దుకాణాలు చాలా ఉన్నాయి. ప్లాస్టిక్ విక్రయాలపై అధికారులు అప్పుడప్పుడు దాడులు నిర్వహించి, నామమాత్రపు జరిమానాలు వేయడం పరిపాటిగా మారింది. పాలిథిన్ కవర్ల వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతోంది.



కాలుష్య కోరలు ఇలా..



» గాలి కాలుష్యం: గాలిలో ఉండే శుద్ధిలేని దుమ్ము, ధూళి, రసాయనాలు కలిస్తే గాలి కలుషితం అవుతుంది.
» కాలుష్యం జరిగే విధానం: వాహనాల వెలువడే పొగ, చెత్త దహనం, అడవులనరికివేత
» ప్రభావం: ఊపిరితిత్తుల వ్యాధులు, హృదయ సంబంధిత సమస్యలు, పిల్లల్లో ఆరోగ్య సమస్యలు వస్తాయి.
» నివారణ: విద్యుత్‌తో నడిచే వాహనాలు వినియోగించాలి, మొక్కలు నాటాలి, పరిశ్రమల వద్ద వాయుశుద్ధి పరికరాలు ఏర్పాటు చేయాలి
» నీటి కాలుష్యం: నదులు, కుంటలు, సముద్రాల్లో హానికరమైన పదార్థాలు కలవడం వల్ల నీరు కలుషితం అవుతుంది.
» కాలుష్యం జరిగే విధానం : పరిశ్రమల నుంచి విడుదలయ్యే విషజలాలు, మురుగు ప్రక్షేపణ, వ్యవసాయ రంగంలో వాడే కీటక నాశకాలు, ప్లాస్టిక్, ఇతర వ్యార్థాలు నీటిలో కలవడం
» ప్రభావం: టైఫాయిడ్, కలరా, జలచర జీవుల మరణం, తాగునీటి కొరత, వ్యవసాయి నీటి నాణ్యత తగ్గుతుంది.
» నివారణ : పరిశ్రమలు శుద్ధి చేసిన నీటినే విడుదల చేయాలి, నీటి వనరులను మితంగా వాడాలి, నదులు, చెరువుల్లో వ్యర్థాలను పడేయకూడదు. వరద కాల్వలు శుద్ధి చేయాలి.
» భూ కాలుష్యం : నేరుగా భూమిలో కలిసిపోయే హానికర పదార్థాల ద్వారా భూమి కాలుష్యం అవుతుంది.
» కాలుష్యం జరిగే విధానం : ప్లాస్టిక్, కెమికల్ వ్యర్థాల పారబోత, వ్యవసాయంలో అధిక రసాయిన ఎరువుల వినియోగం, పరిశ్రమల నుంచి వచ్చే ఘన వ్యర్థాలు
» ప్రభావం: భూమి ఉత్పాదకత తగ్గిపోవడం, ఆహారం విషతుల్యంగా మారడం, మొక్కల వృద్ధి దెబ్బ తినడం, భూమి పాడవుతుంది.
» నివారణ : సేంద్రియ సాగు ప్రోత్సాహం, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. భూగర్భంలో వ్యర్థాల నివారణ, రీసైక్లింగ్ వ్యర్థాల నిర్వహణ
» శబ్ద కాలుష్యం : మన చుట్టూ ఉండే ప్రశాంతతను భంగం చేస్తాయి
» ప్రభావం: ఇవి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి.
» కాలుష్యం జరిగే విధానం : ట్రాఫిక్ ధ్వని, లౌడ్ స్పీకర్, ఫ్యాక్టరీలు, మిషనరీ నుంచి వచ్చే శబ్దం చెవులకు నష్టం, నిద్ర ఉండకపోవడం, రక్తపోటు, ఒత్తిడి, వృద్ధుల్లో, చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు, క్రమక్రమేనా పక్షులసంఖ్య తగ్గుతుంది.
» నివారణ: శబ్ధ నియంత్రణ చట్టాలు అమలు కావాలి, నివాస ప్రాంతాల్లో హారన్ నిషేదంలో ఉండాలి, శబ్ధశోచక పరికరాలు వాడాలి. కళాశాలు, ఆసుపత్రుల వద్ద శబ్ధం మొగించవద్దు.

మొక్కలు నాటాలి



పర్యావరణ కలుషితం కాకుండా ఉండాలంటే అధికారులు, నాయకులు మొక్కలు నాటితే సరిపోతుందనే భావనలో ఉన్నారు. మొక్కలు నాటడంతో పాటు ప్రతిరోజూ చేసే పనిలో పర్యావరణానికి ఉపయోగపడేలా మార్పులు అవసరం. పర్యావరణం కాపాడడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ లైఫ్ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఆచరణ అయ్యే విధంగా అధికారులు చూడాలి.

- సురేష్ గుప్తా, పర్యావరణ ప్రేమికుడు నల్లగొండ.

వినియోగంపై అవగాహన కల్పిస్తాం



ఇప్పటివరకు పాలిథిన్ కవర్లు విక్రయించే వారికి జరిమానాలు విధించాం. అయినప్పటికీ కొంత మంది వ్యాపారులు కవర్లకు ప్రత్యామ్నాయం లేకపోవడంతో చాటుమాటుగా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. బయోడీగ్రేడబుల్ (భూమిలో కలిసే కవర్లు)వినియోగించేందుకు ఈ వారంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తాం. బయోడీగ్రేడబుల్ కవర్ల డీలర్స్‌తో కూడా సంప్రదింపులు చేస్తాం. ఈ కవర్లను వినియోగిస్తే ఎంతో కొంత పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు.

- సయ్యద్ ముసాబ్ అహ్మద్, మునిసిపల్ కమిషనర్, నల్లగొండ.

పాలిథిన్ కవర్ల ఉత్పత్తినే బంద్ చేయించాలి



పాలిథిన్ కవర్ల ఉత్పత్తినే బంద్ చేయిస్తే ఇక వినియోగం ఎలా జరుగుతుంది. పాలిథిన్ కవర్లు మార్కెట్‌లోకి రావడం వల్ల ప్రజలకు వాటిని ఉపయోగించడం అలవాటుగా మారింది. దీనికి ప్రత్యామ్నాయం చూపించి బంద్ చేయిస్తే ఇక ఎలాంటి సమస్య ఉండదు. మార్కెట్‌లోకి కవర్లు వస్తే అధికారుల దాడులు జరిగిన వారం రోజులకే మళ్లీ వినియోగించడం పరిపాటిగా మారుతోంది.

- అనంతుల నాగరాజు, నల్లగొండ పట్టణవాసి.

డెడ్‌స్టోరేజీకి చేరువలో సాగర్..

(5వ పేజీ తరువాయి)

కుడి కాల్వకు కేటాయించిన నీటి వాటాను గత మే నెల 22వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు రోజుకు 4,500 క్యూసెక్కుల చొప్పున వినియోగించడంతో కేఆర్‌ఎంబీ కేటాయించిన వాటా పూర్తయినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. సాగర్ నీటిమట్టం డెడ్ స్టోరేజీకి (510 అడుగులకు) చేరుకుంటే జంటనగరాల తాగునీటి అవసరాలకు పుట్టంగండి నుంచి నీటిని తరలించాలంటే అక్కడ ఎమర్జెన్సీ మోటార్లు ఏర్పాటు చేయాల్సిఉంది. సాగర్ నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరుకున్న ప్రతిసారీ పుట్టగండి వద్ద ఎమర్జన్సీ మోటార్లు ఏర్పాటు చేసి జంటనగరాలకు తాగు నీటిని తరలిస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం 511 అడుగులకు చేరుకోగానే పుట్టగండి వద్ద ఎమర్జెన్సీ మోటార్ల ఏర్పాటు పనులను ప్రారంభించి 510 అడుగులకు చేరుకోగానే వాటి ద్వారా జంటనగరాలకు తాగు నీటిని తరలిస్తామని అధికారులు తెలిపారు.

బంజారా సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా నాగునాయక్

సూర్యాపేట అర్బన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఆలిండియా బంజారా సేవా సంఘ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా చివ్వెంల మండలం సేవాలాల్‌తండాకు చెందిన గుగులోతు నాగునాయక్‌ను నియమించారు. ఈ మేరకు నాగునాయక్‌కు నియామకపత్రాన్ని మాజీ ఎమ్మెల్సీ సపావత్ రాములునాయక్ సోమవారం అందజేశారు.

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	511.90 అడుగులు
టీఎంసీలు	134.9183
ఎడమకాల్వకు నీటి విడుదల	నిల్
కుడికాల్వకు	నిల్
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్‌ఎల్‌బీసీ ద్వారా	900 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	నిల్
అవుట్‌ఫ్లో	900 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	24.96 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	నిల్
అవుట్‌ఫ్లో	300 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	640.50 అడుగులు
టీఎంసీలు	3.33
ఎన్ని గేట్ల ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	492. 24క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	87.88క్యూసెక్కులు



స్పటిక లింగానికి హారతి ఇస్తున్న ప్రధాన పూజారి

శివకేశవులకు విశేష పూజలు

యాదగిరిగుట్ట, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి కొండపై సోమవారం శివకేశవులకు విశేష పూజలు కొనసాగాయి. స్వయంభు స్వామి, అమ్మవారికి శ్రీవైష్ణవ పాంచరాత్రాగమరీతిలో, శ్రీపర్వతవర్ధిని రామలింగే శ్వర స్వామివారి శివాలయంలో స్పటిక మూర్తులకు శైవాగమశాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ప్రధానాలయంలో సుప్రభాత సేవతో స్వామి, అమ్మ వార్లను మేల్కొలిపిన అర్చకులు, మూలమూర్తులను వేదమంత్ర పఠనాలు, పంచామృతాలతో అభిషేకించి, తులసీ దళాలతో అర్చించారు. అష్టభుజి ప్రాకార మండ పంలో ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించిన పూజారులు విష్వక్సేనుడికి తొలి పూజలు చేపట్టి సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహిం చారు. సంధ్య వేళ అలంకార వెండీ జోడు సేవలు, సహస్రనామార్చనలు ఆగమ శాస్త్రరీతిలో కొనసాగాయి. శివాలయం ముఖ మండపంలో స్పటిక మూర్తులను అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. శివపార్వతుల ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణా లతో అలంకరించి తిరు వీధుల్లో ఊరేగించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 30,29,916 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. కాగా, సుమారు 25వేల మంది దర్శించుకున్నారు. ఎండ వేడిమి లేనందున ఉక్క పోత పూర్తిగా తగ్గింది. ఉభయ దర్శన క్యూలైన్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులు స్వామివారి దర్శించుకున్నారు. కొండ పైన బస్టాం డ్‌లో ఆలస్యంగా వస్తున్న బస్సుల కోసం నిరీక్షించిన భక్తులు సీట్ల కోసం ఎగబడ్డారు. కాగా, నమ్మాళ్వారు తిరు నక్షత్రమహోత్సవం ఆలయ పూజారులు వైభవంగా చేపట్టారు. ఆలయంలో ఉదయం స్నపనం సాయంత్ర ఆళ్వారు సేవలను పురవీధుల్లో చేపట్టారు.

గుట్టలో భద్రతా సిబ్బంది ఇబ్బంది

యాదగిరిగుట్ట, జూన్ 9 (ఆంధ్రజ్యోతి):యాదగిరిగుట్ట క్షేత్రంలో ఎండ, వాన, చలి నుంచి రక్షణ లేకుండా విధులు నిర్వహించడం ఆలయ హోంగార్డులు (భద్రత సిబ్బంది)కి కష్టంగా మారింది. కనీస సదుపాయాలు లేకుండా ఔట్ పోస్టు ఏర్పాటు చేశారు. మొదటి ఘాట్ రోడ్డు వాహనాలు కొండ దిగేందుకు వినియోగిస్తుండగా రెండో ఘాట్ రోడ్డు మూసివే శారు. మూడో ఘాట్ రోడ్డు వెంట వాహనాలను రూ.500 రుసుంతో అనుమతిస్తున్నారు. కాగా, ప్రస్తుతం మొదటి ఘాట్ రోడ్డు వద్ద (నో ఎంట్రీ) భద్రత సిబ్బంది ఎలాంటి రక్షణ లేని చోట విధులు నిర్వహిస్తున్నారు. కనీసం నో ఎంట్రీ బోర్డు కూడా అధికారులు ఏర్పాటు చేయలేకపోతున్నారు. భద్రత సిబ్బందికి ప్రత్యేకంగా షెడ్డు తయారు చేసేందుకు అధికారులు మొదటి ఘాట్ రోడ్డు ప్రారంభంలో నాలుగు పైపులు బిగించి వాటిపై తాత్కాలికంగా రేకుల ఇటీవల వీచిన గాలి, దుమారానికి పైకప్పు ధ్వంసమైంది. తర్వాత ఘాట్ రోడ్డుకు ఇరువైపులా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. వీటి నీడన తాగునీరు, ఫ్యాన్లు లేక దుమ్ము, ధూళి వస్తున్నందున సిబ్బంది అతి కష్టంతో విధులు నిర్వహిస్తున్నారు. లైట్లు కూడా ఇక్కడ లేవు. విధులు నిర్వహించే సిబ్బందికి మరుగుదొడ్ల సౌకర్యం లేదు. విధులు నిర్వహించే ప్రదేశంలో ఓ వ్యక్తిని నిలిపి తులసీ కాటేజీకి వెళ్తున్నారు. ఈ లోపు ఇక్కడ ఎవరైనా భక్తులు ఈ దారి నుంచి వెళితే సిబ్బందిపై అధికారుల నుంచి చర్యలు తప్పడం లేదు. ఇబ్బందుల దృష్ట్యా మొదటి ఘాట్ రోడ్డు ప్రదేశంలో సరైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని సిబ్బంది వేడుకుంటున్నారు.

నైరుతి రాగం

(5వ పేజీ తరువాయి)

వరకే కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కావడంతో పాటు మబ్బులు రైతులను ఊరించాయి. వాతావరణశాఖ అంచనాలు తారుమారయ్యాయి.

నైరుతి రుతుపవనాల మందగమనం

నైరుతి రుతుపవనాల గమనం మందగించడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు ముఖం చాటేశాయి. ఈ ఏడాది రుతుపవనాలు నిర్దిష్ట సమయం కంటే ముందే రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఉమ్మడి జిల్లాలో మాత్రం ఆశించిన స్థాయిలో వర్షాలు లేవు. గత వారానికి పైగా నైరుతి రుతుపవనాల్లో ఎలాంటి కదలికలు లేవు. ఈనెల 15 తరువాత రుతుపవనాల్లో కొంత మార్పు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ పేర్కొంది. జూలై మొదటి వారం నుంచి వర్షాలు స్థిరంగా ఉండే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తోంది. ప్రస్తుతం జూన్ మాసం రెండో వారం వచ్చినా పగటి ఉష్ణోగ్రత 37.5డిగ్రీలు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. వర్షాలు లేకపోవడంతో భూమిలో తేమశాతం లేక వాతావరణం చల్లబడటం లేదు. నల్లగొండ జిల్లాలో దేవరకొండ డివిజన్‌లోని మర్రిగూడ మండలంలో ఇప్పటి వరకు 126.5మి.మీల వర్షం కురిసింది. చింతపల్లి మండలంలో 73.2మి.మీలుగా నమోదైంది. మిగతా అన్ని మండలాలో లోటు వర్షపాతం ఉంది. జిల్లాలో ఈనెల 9వ తేదీ నాటికి 58.5మి.మీల వర్షపాతం లోటు ఉంది. కేవలం 27మి.మీలు మాత్రమే వర్షపాతం నమోదైంది. నల్లగొండ డివిజన్‌లో 73.1మి.మీ లోటు, మిర్యాలగూడ డివిజన్‌లో 36.6లోటు, దేవరకొండ డివిజన్‌లో 409మి.మీ లోటు, చండూరు డివిజన్‌లో 20.2మి.మీల లోటు వర్షపాతం నమోదైంది. ఒకటి, రెండు మండలాల మినహా ఎక్కడా వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

మారిన వాతావరణంతో సతమతం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వానాకాలంలో సైతం ఎండాకాలం మాదిరిగానే పరిస్థితులు ఉన్నాయి. పగటి ఉష్ణోగ్రతలు పెరిగి వాతావరణంలో తేమశాతం తగ్గి ఉక్కపోత పెరిగింది. సమృద్ధిగా వర్షాలు కురిస్తే తప్ప వాతావరణంలో మార్పులు కనిపించే అవకాశాలు లేవు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం నమోదు కాలేదు. ప్రధానంగా నల్లగొండ జిల్లాలోని 17 మండలాల్లో వర్షాల ప్రభావమే లేకపోగా, 14 మండలాల్లో వానలు అంతంతమాత్రమే కురిశాయి. వర్షాల కోసం రైతులు నిత్యం ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు. అప్పుడప్పుడు మబ్బులు కనిపించడం తప్ప చినుకు జాడ లేదు. ఏదో ఒక చోట కొద్ది సేపు వర్షం కురవడం మినహా వ్యవసాయానికి అనుకూలంగా వర్షాలు లేవు. మే నెలలో కురిసిన వర్షాలకు విత్తనాలు వేసిన రైతులు అవి మొలకెత్తకపోవడంతో ఆర్థికంగా నష్టపోయారు. మే నెలలో కురిసిన ఆడపాదడపా వర్షాలకు దుక్కులు దున్ని సిద్ధంగా ఉన్న రైతులను నైరుతి రుతుపవనాలు ఊరించి ఉసురుమనిపించాయి. బోరుబావుల కింద రైతులు సుమారు 50వేల ఎకరాలకు సరిపడా నార్లు ఇప్పటి వరకు పోసుకున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసినప్పుడే బోరుబావుల్లోకి జలాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే చాలా చోట్ల బోర్లు వేసి నీళ్ల పడకపోవడంతో రైతులు నష్టపోయారు.

సమృద్ధిగా వర్షాలు కురిశాక విత్తనాలు వేయాలి

జిల్లాలో అంతగా వర్షాలు లేవు. మే నెలలో కురిసిన వర్షాలతో 6,500 ఎకరాల్లో రైతులు విత్తనాలు వేశారు. సమృద్ధిగా వర్షాలు కురిశాకే రైతులు విత్తనాలు విత్తాలి. కొద్దిపాటి వర్షానికి విత్తనాలు వేయడం వల్ల నష్టపోవాల్సి ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది. దీని దృష్ట్యా వానలు కురిసిన తరువాతే విత్తనాలు విత్తితే ప్రయోజనం ఉంటుంది.

● పి. శ్రవణ్‌కుమార్, నల్లగొండ జేడీఏ

చిక్కిందోయ్.. 20కిలోల చేప



వలలో పడిన భారీ చేపను చూపుతున్న జాలరి

నల్లగొండ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉదయ సముద్రం పానగల్ చెరువులో సోమవారం మత్స్యకారుడు పానగల్లు చెరువులో వల వేయగా 20కిలోల చేప చిక్కింది. ఇలాంటి చేపలకు మార్కెట్‌లో డిమాండ్ ఉన్నందున చేపల వ్యాపారి సింగం శ్రీను రూ.6వేలకు విక్రయించారు. గతంలో 14 నుంచి 15కిలోల చేపలు మాత్రమే లభ్యమయ్యేవి. ఈ సంవత్సరం 20కిలోల బరువైన చేప వలలో చిక్కడం ఇదే తొలిసారి. ఈ చేప వయస్సు సుమారు 16 సంవత్సరాలు ఉంటుందని, 21 సంవత్సరాల క్రితం పానగల్లు చెరువు లూటీ అయినందున ఇంత పెద్ద సైజు చేపలు వలలో చిక్కడం అరుదని మత్స్యకారులు తెలిపారు. ఈ చేపను వల నుంచి బయటికి తీయడానికి మత్స్యకారుడు నానా అవస్థలు పడ్డాడు.



భీమారం వద్ద పరైకాల్వ పూడికతీత పనులకు శంకుస్థాపన చేస్తున్న రైతులు

కాల్వ బాగుకు ఏకమై..

కేతేపల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి అధికారుల, ప్రజాప్రతినిధుల నిరాదరణకు గురైన మరమ్మతులకు నోచుకోని మూసీ పరైకాల్వ మరమ్మతులకు ఆయకట్టు రైతులు నడుం బిగించారు. 65వ నెంబరు జాతీయ రహదారి సమీపంలోని నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామ శివారు నుంచి భీమారం వరకు దాదాపు ఎనిమిది కిలోమీటర్ల పొడవునా ఈ పరై కాల్వ ప్రవహిస్తోంది. ఈ భీమారం గ్రామానికి చెందిన 50మంది రైతులకు చెందిన 200ఎకరాలకు పైగా ఈ కాల్వ సాగునీటిని అందిస్తోంది.. అంతటి ప్రాధాన్యం ఉన్న ఈ పరై కాల్వ మరమ్మతులు, అభివృద్ధి కోసం అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేనందున గత కొన్నేళ్లుగా ఆయకట్టు రైతులే శ్రమదానంతో పూడిక తీసి నీటిని పారించుకుంటున్నారు. రెండేళ్లుగా పూడిక తీయనందున కాల్వలో పూడిక పేరుకుపోయింది. ఈ పూడిక తీసేందుకు సోమవారం ఆయకట్టు రైతులంతా ఒక్కటై కదిలారు. గ్రామ మాజీ సర్పంచ్ బడుగుల మురళయ్య నేతృత్వంలో గ్రామ శివారులో సమావేశమైన ఆయకట్టు రైతులు పరై కాల్వ పూడికతీత పనులకు శంకుస్థాపన చేశారు. నెల రోజుల పాటు శ్రమించి ఎనిమిది కిలోమీటర్ల మేర కాల్వలో పూడిక తీయడంతో పాటు వర్షాకాలంలో వరద నీటితో కాల్వకు గండ్లు పడకుండా ఉండేందుకు కాల్వకు ఇరువైపులా కట్టలను బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ పనులకు ఆయకట్టు రైతులంతా విధిగా హాజరై పనులు పూర్తి చేసి వానాకాలం పంటలు పండించుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముత్తయ్య, కాంగ్రెస్ నాయకుడు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

నల్లగొండటౌన్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో తరచూ విద్యుత్ సరపరాలో జరిగే అంతరాయల నివారణకు పానగల్ ఫీడర్ నుంచి 11 కేవీ ప్రత్యేక ఫీడర్‌ను ఏర్పాటుచేయాలని మునిసిపల్ మాజీ కౌన్సిలర్ కొండూరు సత్యనారాయణ కోరారు. సోమవారం కలెక్టర్‌ను వినతిపత్రం సమర్పించారు. శ్రీనగర్‌కాలనీ పరిధిలోని పలు కాలనీల్లో లోవోల్టేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజల ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు.

వర్గీకరణకు మద్దతిచ్చిన అన్ని వర్గాలను సత్కరించాలి

చిట్యాల, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రతీ ఒక్కరిని సన్మానించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ కోరారు. చిట్యాలలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్దతు ఇచ్చిన వారికి వచ్చే నెల 7న నిర్వహించే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మేడి కృష్ణ, గాదె రమేష్, శంకర్, గోపాల్, పురుషోత్తం, రవీందర్, కృష్ణ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

మంత్రులకు ఘన స్వాగతం

చిట్యాల, జూన్9, (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవానికి వెళుతూ చిట్యాల పాలకేంద్రంలో ఆగిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డికి సోమవారం చిట్యాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పోకల దేవదాస్, జడల చినమల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పరమేశం, శ్రీను, హనుమంతు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నార్కట్‌పల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అక్కెనపల్లి జడ్పీహెచ్ఎస్ 2007-08 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివే సమయంలో తీపి, చేదు జ్ఞాపకాలను, గుర్తులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనాటి ఉపాధ్యాయులు లక్ష్మీనర్సింహారెడ్డి, వెంకటేశం, అనంతరావు, కూరెళ్ల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.

సమస్యలను పరిష్కరించాలి

● పంచాయతీ కార్యదర్శుల వినతి

కనగల్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు ఖాసీం డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సూపరింటెండెంట్ అండాలుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఖాసీం మాట్లాడుతూ పంచాయతీలకు నిధుల కొరత కారణంగా రోజువారీ నిర్వహణ ఖర్చులను కార్యదర్శులు భరిస్తూ అప్పులు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న పాత బిల్లులను, చెక్కులను ఇతర నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శులను జేపీఎస్‌లుగా మార్చాలన్నారు. జూనియర్ కార్యదర్శులకు నాలుగేళ్ల ప్రొబేషన్‌కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలన్నారు. గ్రామపంచాయతీల సాధారణ నిధులను ట్రెజరీ ఫండ్ నుంచి తొలగించి ప్రత్యేక బ్యాంకు ఖాతాలో జమచేయాలన్నారు. ఏఐ ఆధారిత పేసియల్ హాజరు నమోదును రద్దు చేసి బయోమెట్రిక్ విధానంలో మ్యానువల్‌గా హాజరు తీసుకోవాలన్నారు. ఉపాధి పథకానికి గ్రామపంచాయతీకి ఒకరి చొప్పున క్షేత్ర సహాయకులను నియమించాలన్నారు.

అన్ని స్కూళ్లలో అవకాశం కల్పించాలి



ఎస్సీ నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కీంలో కేవలం కొన్ని పాఠశాలల్లో మాత్రమే అనుమతిస్తున్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్, మిషనరీ స్కూళ్లలో బీఏఎస్ పథకం అమలుకు నోచుకోవడం లేదు. దీంతో పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై అనేక సార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం బీఏఎస్ దరఖాస్తులు స్వీకరిస్తున్నందున ఈ విద్యా సంవత్సరంలోనైనా జిల్లాలోని అన్ని కార్పొరేట్, మిషనరీ స్కూళ్లలో కూడా అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

- గోలి సైదులు, దండంపెల్లి, నల్లగొండ

ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి



మేము నిరుపేద కుటుంబానికి చెందిన వారము. మేమంతా కూలీనాలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాం. మాకు ఉండటానికి పక్కా ఇల్లు లేకపోవడంతో ఇటీవల ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేసుకున్నాం. మొదటి లిస్టులో మాపేరు వచ్చింది. కానీ తుది జాబితాలో మాత్రం రాకుండా చేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే అధికారులు పట్టించుకోవడం లేదు. దయచేసి మాకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఆదుకోవాలి.

- కేతేపల్లి, గ్రామస్థులు

కన్నీళ్లు తుడిచే వారెవరు..

ప్రజావాణిలో బాధితుల ఆవేదన



నల్లగొండటౌన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): అధికారులు, కార్యాలయాల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతున్నా తమను పట్టించుకునే వారే కరువయ్యారంటూ జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అనేక మంది బాధితులు ప్రజావాణిలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి మొరపెట్టుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులను కలిసి తమ సమస్యలను విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని ఆరోపించారు. వారం వారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం జిల్లా నలుమూలల నుంచి అనేక మంది బాధితులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వారిలో కొందరు భూ సంబంధిత సమస్యలపై ఫిర్యాదు చేయగా మరి కొందరు ఇతర అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డిలతో కలిసి బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటి సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి



నాకు మా గ్రామంలోని సర్వే నెంబర్ 346, 350, 351లలో భూములు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన పట్టా కూడా కలిగి ఉండి కబ్జాపై ఉండి సేద్యం చేసుకుంటున్నాం. అయితే ఈ భూమి కొంతకాలంగా వివాదంలో ఉండడంతో కోర్టు పరిధిలో ఉంది. ఇదే స్థలంలో తాను గతంలో ఇంటిని నిర్మించుకున్నా. అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు రాత్రి సమయంలో ఎక్స్‌కవేటర్‌తో మాపై దాడి చేసి ఇంటిని కూల్చి వేయడమే కాకుండా మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేశారు. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పైగా తనపైనే అక్రమ కేసులు బనాయిస్తామని బెదిరిస్తున్నారు. దయచేసి పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి.

- దాడి శ్రీనివాస్‌రెడ్డి, వట్టిమర్తి, చిట్యాల

న్యాయం చేయండి



మా గ్రామంలో సర్వేనెంబర్ 902లో 2.25 ఎకరాల భూమి పట్టా భూమి ఉంది. ఇందుకు సంబంధించిన పాస్ పుస్తకాలు కూడా ఉన్నాయి. గ్రామానికి చెందిన మరో వ్యక్తి ఇదే సర్వే నెంబర్‌పై ఓ వ్యక్తి నుంచి రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లుగా తమ భూమి హద్దురాళ్లను చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేయించుకుని తన భూమి పైకి వచ్చి దౌర్జన్యానికి పాల్పడుతున్నాడు. దీనిపై కోర్టును ఆశ్రయించగా తనకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే వారు కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ రాజకీయ పలుకుబడితో కోర్టు వారికి ఆర్డర్ ఇచ్చిన ప్రకారం వారి భూమి మీదికి వారు పోకుండా అక్రమంగా తమ భూమి మీదకి వస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే దౌర్జన్యం చేయడమే కాకుండా తమ భూమిలో ఉన్న గేట్లను, పైపులను, మోటార్‌ను ధ్వంసం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యంగా వారికే అనుకూలంగా మాట్లాడుతున్నారు. దయచేసి ఈ విషయంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలి.

- నాగులపాటి నాగమణి, ఈదులూరు, కట్టంగూరు

గురుకుల సీటు ఇప్పించండి

నేను అంధుడిని. నాకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. నా భార్య కూలీనాలి చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. నా కుమార్తె ఐదవ తరగతి పూర్తి చేసుకొని ఆరవ తరగతిలో ప్రవేశిస్తుంది. పిల్లలు ఇద్దరినీ చదివించడం చాలా కష్టంగా ఉంది. ఆర వ తరగతిలో గురుకులాల్లో ప్రవేశాలకు అవకాశం ఉన్నందున నా కుమార్తెకు గురుకుల సీటుఇప్పించి ఆదుకోవాలి.

- రేపని రామరాజు, గుడివాడ, నకిరేకల్

ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వద్దు : మంత్రి



ఆర్డీవో కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టంచేశారు. జిల్లాకేంద్రంలోని ఆర్డీవో, మునిసిపల్ కార్యాలయాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆకస్మిక తనిఖీలు జిల్లా పరిపాలనలో జవాబుదారీతనాన్ని, ప్రజల న మ్మకాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు. అంతకుముందు ఫైల్స్ పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి అధికారి నిబద్ధతతో నిర్వహించాలన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కృషి

మాడ్గులపల్లి: ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందని సినిమాటోగ్రఫి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, ఎంపీడీవో కార్యాలయాల నిర్మాణానికి స్థలాలను పరిశీలించారు. ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు, వెంకన్న, నరేష్, యాదగిరి, రాజశేఖర్ పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న చెరువులను రక్షిస్తాం

తిప్పర్తి: ప్రతి గ్రామానికీ బీటీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని మంత్రి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో ఎలాంటి సమస్యలు వస్తున్నాయి, ఎలా జరుగుతుందని తహసీల్దార్ పరశురాంను అడిగి తెలుసుకున్నారు. మండలంలో చెరువులు ఎలా ఉన్నాయి, కబ్జాలకు గురైన చెరువులను వాటి హద్దులు గుర్తించి వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. గత ప్రభుత్వం పదేళ్లలో మండలం మొత్తంలో 50 ఇళ్లు కూడా మంజూరు చేయలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం 3,500 ఇళ్లు మంజూరు చేసి, వెయ్యి ఇళ్లకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. వచ్చే నెలలో మరో 1500 ఇళ్లు మంజూరు చేయబోతున్నట్లు తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించి, రంగులు వేయించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, జూకూరి రమేష్, ముత్తినేని శ్యాంసుందర్, నాగులవంచ లింగారావు, కిన్నెర అంజి, రొట్టెల రమేష్, పల్లె ఎల్లయ్య, బొల్లెద్దు అంబేడ్కర్, షేక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



మర్రిగూడలో మాట్లాడుతున్న వీరారెడ్డి

నాంపల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజుయాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు దాచేపల్లి నర్సింహ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సాగుతున్న మన ప్రధాని నరేంద్ర మోదీ పాలన 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో చిరుమామిళ్ల గిరిబాబు, మండల ప్రధాన కార్యదర్శులు చల్లమల కాంతరెడ్డి, పొలగోని శ్రీకాంత్, పానగంటి మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్, లక్ష్మయ్య, నరేష్, శంకర్, నారాయణరెడ్డి, నర్సింహ, ధరమ్ సింగ్, నాంపల్లి శంకర్, తిప్పని శ్రీదర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడిగా పని చేయాలని సూచించారు. అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించి మొక్కలు నాటారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజునాయక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, నాయకులు రవీందర్‌రెడ్డి, సైదులు, వేనేపల్లి శ్రీనివాసరావు, కిషోర్ పాల్గొన్నారు.

కార్మికులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

చిట్యాల, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కార్మికులు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని వైద్యాధికారి సత్యనరేష్ కోరారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం చిట్యాలలో మునిసిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న మునిసిపల్ కార్మికులకు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా 40మంది కార్మికులకు పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో నర్సింగరావు, ఏఎన్ఎంలు సరళ, పుష్ప, ఆశా కార్యకర్తలు గీత, కవిత, మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి, మెప్మా టీఎంసీ సరిత, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

మర్రిగూడ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య అన్నారు. మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో కంఠమహేశ్వరస్వామి శిఖర కలశ ప్రతిష్ఠాపన బ్రహ్మోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమవారం మహిళలు బోనాలతో నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించారు. అదేవిధంగా సామాజిక కార్యకర్త వల్లముల సంతోష్‌యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరామదాసు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మాదెం వెంకటయ్యశాంతమ్మ, నాయకులు గ్యార వెంకట్, సుగుణమ్మ, ముద్దం శ్రీనివాస్, భాస్కర్, జమ్ముల వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలి



రాస్తారోకో చేస్తున్న సీపీఎం, బీఎస్పీ నాయకులు

నార్కట్‌పల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారిపై నార్కట్‌పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని సీపీఎం, బీఎస్పీ నాయకులు కుమ్మరి శంకర్, దండు రవి, మేడి వాసుదేవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడెం బస్టేజీ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు పార్టీల నాయ కులు మాట్లాడుతూ చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి వేల సంఖ్యలో వచ్చే భక్తులు ఎల్లారెడ్డిగూడెం వద్ద బస్టేజీ నుంచి వెళ్లాల్సి ఉంది. దీంతో బస్సు దిగి భక్తులు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించి భక్తులను ప్రమాదాల బారి నుంచి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం, బీఎస్పీ నాయకులు అశోక్, దండు నాగరాజు, అంతటి సత్యనారాయణ, బొల్లెద్దు సైదులు, దండు శంకర్, బొంగు లింగయ్య, రేగట్టె సతీశ్, నల్ల చంద్రశేఖర్, దండు శివశంకర్, బోయపల్లి శివ, లింగస్వామి, హరిబాబు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

చిట్యాలరూరల్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కోరారు. సోమవారం చిట్యాలకు వచ్చిన శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి ఇదివరకు నార్కట్‌పల్లి నుంచి ఉరుమడ్ల మీదుగా అప్పాజిపేట, మునుగోడుకు బస్సు సౌకర్యం ఉండేదని అది రద్దయిందని తెలిపారు. ఉరుమడ్ల నుంచి హైదరాబాద్‌కు నైట్‌హాల్ట్ బస్సును ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా దేవరకొండ నుంచి ఉరుమడ్ల మీదుగా యాదగిరిగుట్ట వరకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగని స్వామి, పల్లపు బుద్ధుడు, పట్ల జనార్ధన్, పాకాల దినేష్, రూపని యాదయ్య, రమేష్, శ్రీకాంత్, నరేష్, హరిప్రసాద్, జానయ్య, సాయి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ




చర్లగౌరారంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలతో లబ్ధిదారులు

కనగల్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల ప్రారంభోత్సవాలను గ్రామాల్లో పండుగ వాతావరణంలో పేదలు నిర్వహించుకుంటున్నారు. మండలంలోని చర్లగౌరారం, ఎస్‌లింగోటం, ఇస్లాంనగర్ గ్రామాల్లో సోమవారం లబ్ధిదారులకు అధికారులు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను అందజేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాం మాట్లాడుతూ చర్లగౌరారానికి 35, ఎస్‌లిగోటం 30, ఇస్లాంనగర్‌కు 11 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఇంటి పనులను త్వరతగతిన ప్రారంభించి నాలుగైదు మాసాల్లో పూర్తి చేయాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్‌టీఏ మెంబర్ రాజురెడ్డి, ఎస్‌లింగోటం మాజీ సర్పంచ్ పోచమళ్ల లింగయ్యగౌడ్, ఎంపీవో సుమలత, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, కార్యదర్శి సంతోష్, వెంకన్న, అజీజ్, అవురేశి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు రూరల్: మండలంలోని కొంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకన్నయాదవ్, వెదిరె విజయేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదోడి సొంతింటి కలను సాకారం చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరవుతాయని వివరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి స్వామి, హౌజింగ్ ఏఈ అనిల్‌కుమార్, వెదిరె పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు వెదిరె విజేందర్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకన్న, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుడు సూర మహేష్, సంకు శంకర్, బోయపర్తి ప్రసాద్, జీడిమడ్ల దశరథ, అన్నాలపు అలివేలు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల్లో తప్పులు పునరావృతం కావద్దు



ఉపాధి పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

నార్కట్‌పల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం అమల్లో తప్పులు పునరావృతం కావద్దని అడిషనల్ డీఆర్‌డీఏ నవీన్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలో నిర్వహించిన ఉపాధి పనులపై నార్కట్‌పల్లిలో మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావేదిక సామాజిక తనిఖీలో పాల్గొని మాట్లాడారు. మొత్తం రూ.4,10,21,446ల ఉపాధి పనులను చేయగా వీటిలో రూ.21,39,848 మెటీరియల్ కాంపోనేట్, రూ.3,88,81,598 వేజెస్ కింద చేసిన చెల్లింపులపై సమీక్ష నిర్వహించారు. కొన్ని చోట్ల నర్సరీల నిర్వహణలో అవకతవకలను గుర్తించారు. మొక్కల పెంపకం కోసం బ్యాగింగ్ సంఖ్యను ఎక్కువ చేసి రాయడం, మస్టర్లు ఎక్కువగా రాయడం వంటివి గుర్తించారు. కొన్ని చోట్ల ఒకరిద్దరూ ఉపాధి కూలీలకు వేతనాలు అందకపోవడం, కొందరికి ఎక్కువగా రావడం వంటి సాంకేతిక సమస్యలను గుర్తించి వీటిని సవరించాలని, పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతీ కూలికి ఖచ్చితంగా వంద రోజుల పని చూపించాలని ఆదేశించారు. సమావేశంలో డీపీవో చకిలం వేణుగోపాల్‌రావు, ఏపీవో గౌతమి, ఎంపీడీవో కత్తు రోజు ఉమేష్‌చారి, ఎంపీవో సుధాకర్, ఏపీవో యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే భూ సమస్యల పరిష్కారం

● ఆర్డీవో రమణారెడ్డి



కట్టంగూరు: కురుమర్తిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మర్రిగూడ, శాలిగౌరారం, కేతేపల్లి, చిట్యాలరూరల్, కట్టంగూరు, కనగల్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): భూభారతి నిబంధనల ప్రకారమే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని చండూర్ ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లెంకలపల్లి, వట్టిపల్లి గ్రామాలలో రైతు సదస్సులను నిర్వహించారు. వట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సులో ఆర్డీవో రమణారెడ్డి పాల్గొన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలో సోమవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులకు పెద్ద ఎత్తున స్పందన కనిపించింది. సోమవారం ఒక్కరోజే 270కు పైగా రైతుల నుంచి దరఖాస్తులు వచ్చాయి. శాలిగౌరారంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం తహసీల్దార్ పి.యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన రెవిన్యూ సదస్సులో 130మంది రైతులు భూ సమస్యల మీద దరఖాస్తులు చేసుకున్నారు. వల్లాల గ్రామంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో 142మంది పాల్గొని దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు మహ్మద్ అజారుద్దీన్, మహ్మద్ అబ్దుల్ రఫీ, దండెంపల్లి పద్మ , వంటెపాక రాంబాబు, అలుగుబెల్లి రాంరెడ్డి, గద్దల యల్లయ్య, విప్లవ జ్యోతి పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని కొర్లపహాడ్‌లో 75, తుంగతుర్తిలో 63దరఖాస్తులు అందినట్లు తెలిపారు. మండల ఇన్‌చార్జి తహసీల్దార్ మహ్మద్ అబ్దుల్ సత్తార్ ఆయా గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులను పర్యవేక్షించారు.

చిట్యాలరూరల్ : మండలంలోని గుండ్రాంపల్లిలో 148, ఎలికట్టెలో 202 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ జి.కృష్ణ, నాయబ్ తహసీల్దార్ విజయ తెలిపారు.

కట్టంగూరు : మండలంలోని కురుమర్తి గ్రామంలో 166, పిట్టంపల్లిలో 43 దరఖాస్తులు స్వీకరించినట్లు డిప్యూటీ తహసీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్ తెలిపారు. ఆర్‌ఐ ఎస్.కుమార్‌రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

కనగల్: మండలంలోని దర్వేశిపురం గ్రామంలో మాట్లా రైతుల నుంచి 44 దరఖాస్తులు అందాయని తహసీల్దార్ పద్మ వివరించారు. త్వరలోనే దరఖాస్తులను పరిశీలించి, పరిష్కార మార్గం చూపుతామన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



చిట్యాల మండలం పెద్దకాపర్తిలో బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, గ్రామస్థులు


నార్కట్‌పల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలకన్న ప్రభుత్వ పాఠశాల మిన్న అని, నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో కూకుట్ల నర్సింహ అన్నారు. సోమవారం మండలంలోని బీ.వెల్లెంలలో జరిగిన బడిబాటలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపించాలని సూచించారు. విద్యార్హత బోధనానుభవం వృత్తినైపుణ్యం గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటారని పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన పద్ధతులుంటాయని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాల్గొన్నారు.

కేతేపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని కేతేపల్లి మండల విద్యాధికారి ఎ.రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సీటీ.ప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.రాజబాబు, ఉపాధ్యాయులు రమేష్, వెంకటమోహన్, శంకర్, కవిరాజు, సరిత, శ్రీనివాస్, రేణుక పాల్గొన్నారు.

చిట్యాలరూరల్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మీ గ్రామాల్లోని మీయొక్క ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించాలని పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లుకేందర్‌రెడ్డి, భవాని అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఫ్లెక్సీ బ్యానర్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కట్టంగూరు : ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని మాజీ జడ్పీటీసీ తరాల బలరాం అన్నారు. సోమవారం మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామంలో పాఠశాల కరపత్రాలను ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కొంక ఆంథోని, అబ్దుల్ గఫూర్, చిన్ని శ్రీనివాస్, చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డిలు ఉన్నారు.

మర్రిగూడ : మండలంలోని ఎర్రగొండపల్లి, కొండూరు, పడమటి తండా, అజలాపురం, తమ్మడపల్లి, తిరగండ్లపల్లి, దామర భీమనపల్లి గ్రామాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో బిట్టు శీను మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్‌నాయక్, మాలతి, వాసుదేవరావు, నరేష్ శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చికెన్ ధరలు	
లైవ్	124
డ్రెస్	184
స్కిన్‌లెస్	210
గుడ్డు డజన్	66
ఉష్ణోగ్రత	
గరిష్ఠం	37.5
కనిష్ఠం	22.4

పర్యావరణం


- విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం
- విక్రయాలపై నామమాత్ర దాడులు
- ప్రచారార్భాటం తప్ప పరిరక్షణ చర్యలు శూన్యం

డెడ్‌స్టోరేజీకి చేరువలో సాగర్..

- ప్రస్తుతం 511.90 అడుగుల వద్ద నీటిమట్టం
- డెడ్‌స్టోరేజీకి ఎగువన అందుబాటులో 3టీఎంసీల నీరు
- రెండు తెలుగు రాష్ట్రాలకు తాగునీటికి 14 టీఎంసీలు అవసరం

నాగార్జునసాగర్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం డెడ్‌స్టోరేజీకి చేరువలో ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా, డెడ్‌స్టోరేజీ నీటిమట్టం 510 అడుగులు (131.5607టీఎంసీలు). కాగా, ప్రస్తుతం సాగర్ నీటిమట్టం 511.90 అడుగులు (134.9183టీఎంసీలు)గా ఉంది. మరో అడుగున్నర తగ్గితే సాగర్ నీటిమట్టం డెడ్‌స్టోరేజీకి చేరుకుంటుంది. ప్రస్తుతం డెడ్‌స్టోరేజీకి ఎగువన కేవలం 1.90అడుగుల నీరు(3 టీఎంసీలు) మాత్రమే అందుబాటులో ఉంది. సాగర్ ప్రాజెక్టు పరిధిలో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, జంటనగరాల తాగునీటి అవసరాలకు రెండు నెలల కాలానికి (సాగర్‌కు వరదలు వచ్చే సమయం వరకు) 14 టీఎంసీలు నీరు అవసరం. ప్రస్తుతం సాగర్‌లో 3టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉంది. ఈ రెండు నెలలు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, జంటనగరాలకు తాగునీటికి ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే సాగర్ నుంచి డెడ్‌స్టోరేజీకి దిగువకు మరో 10 అడుగుల(500 అడుగులు వరకు) వరకు నీటిని తీసుకోవాల్సి ఉంటుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. కేఆర్ఎంబీ గత నెలలో 20వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల తాగు నీటి అవసరాలకు సాగర్ నుంచి 505 అడుగుల వరకు నీటిని తీసుకోవాలని సూచించింది. ఏపీకి కుడి కాల్వ ద్వారా 4టీఎంసీలు, తెలంగాణకు ఎడమ కాల్వ పరిధిలో గ్రామాలతో పాటు జంటనగరాల తాగునీటి అవసరాలకు 10 టీఎంసీల నీటిని కేటాయించింది. ఏపీకి

- మిగతా 7వ పేజీలో..



సాగర్ ప్రాజెక్టు



నైరుతి రాగం

మృగశిర కార్తెలోనూ జాడలేని వానలు

మే నెలాఖరులో అడపాదడపా కురిసిన వర్షంతోనే సరి

గతంలో ఎన్నడూ లేని విధంగా మే మూడో, నాలుగో వారంలో వాతావరణ చల్లబడటం, అక్కడక్కడ వర్షాలు కురియడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. వాతావరణశాఖ సైతం ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంతో పాటు జిల్లాకు చేరుతాయని ప్రకటించింది. ఆ తరువాత నైరుతి రుతుపవనాలు శృతి తప్పాయి. భిన్నమైన వాతావరణం ఏర్పడటం తో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

- (ఆంధ్రజ్యోతి, నల్లగొండ)

ఉమ్మడి జిల్లాలో మే నెలలో కురిసిన వర్షాలతో రైతులు వేసవి దుక్కులు దున్నారు. ఒక్క నల్లగొండ జిల్లాలో సుమారు 6,500 ఎకరాల్లో రైతులు పత్తి విత్తనాలు విత్తారు. ప్రస్తుతం అవి మాడిపోయే దశలో ఉన్నాయి. వాస్తవానికి నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారం నుంచి ప్రారంభం కావాల్సి ఉం ది.మృగశిర కార్తె వచ్చి రెండు రోజులైనా చినుకు జాడ లేదు. నల్లగొండ జిల్లా లో మిర్యాలగూడ మండలంలో తప్ప మిగతా ఏ ప్రాంతంలో కూడా సరిగా వర్షాలు పడలేదు. ఈ ఏడాదిలో రుతుపవనాలు ముందుగానే రావడం వల్ల మం చి వర్షాలు నమోదవుతాయని, ఇవి వ్యవసాయానికి చాల ఉపయోగపడుతాయని వ్యవసాయశాఖ సైతం అంచనా వేసింది. మే నెలాఖరులో 38డిగ్రీల

- మిగతా 7వ పేజీలో..

మూసీ ప్రాజెక్టుకు జలకళ

పూర్తిస్థాయి నీటిమట్టానికి నాలుగు అడుగుల దూరం

కేతేపల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్ద నీటి వనరుగా ఉన్న మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువకు వచ్చింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వచ్చే వరదతో ప్రాజెక్టు నీటిమట్టం రోజురోజుకూ పెరుగుతోంది. మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 645అడుగులు (4.46టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 640.50అడుగుల (3.33టీఎంసీలు)కు చేరింది. నిరంతరం వస్తున్న వరదతో ఎగువ నుంచి 492 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. గత ఏడాది ఇదే సమయానికి ప్రాజెక్టు నీటిమట్టం 637.30 అడుగులు (257టీఎంసీ)గా ఉండగా, ఇన్‌ఫ్లో 764క్యూసెక్కులుగా ఉంది. ప్రస్తుతం వస్తున్న ఇన్‌ఫ్లో ఇలాగే కొనసాగితే కొద్దిరోజుల్లోనే మరో నాలుగు అడుగుల మేర నీరు చేరి మూసీ పూరిస్థాయి నీటిమట్టాన్ని అందుకుంటుంది. వేసవి ఎండలు మండే ఏప్రిల్, మే నెలల్లో మూసీ ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. 15రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలతో ఎగువ నుంచి క్రమం తప్పకుండా వరద మూసీ ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది. దీంతో వానాకాలం ప్రారంభంలోనే ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టానికి చేరువకు వచ్చింది.



మూసీ ప్రాజెక్టు

ఆర్థికభారం లేకుండా ఇందిర సౌర గిరి జలవికాసం

కలెక్టర్ ఇలా త్రిపాఠి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): రైతుపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఇందిర సౌర గిరి జలవికాస పథకం ఉపయోగపడుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఇందిరా సౌర గిరి జల వికాస పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గతంలో ఈ పథకాన్ని ఇందిర జలప్రభ, తదితర పేర్లతో అటవీ ప్రాంతంలోని గిరిజన రైతులకు అమలు చేశారని, అయితే విద్యుత్ ద్వారా బోర్లతో సాగునీటిని అందించే పద్ధతి ఉండేదని, ఇందిర సౌర గిరి జల వికాస పథకం కింద రైతులకు ఇలాంటి ఇబ్బందులను తొలగించడం, ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ ఇందిర సౌర గిరి జల వికాస పథకం దోహదపడుతుందని తెలిపారు. దేవరకొండ, మిర్యాలగూడ తదితర గిరిజన ప్రాంతాల్లోని 14 మండలాల్లో ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఆర్డీఐ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఈసీఐఎల్ ద్వారా దివ్యాంగులకు పంపిణీ చేయనున్న మోటార్ బ్యాటరీ సైకిళ్లు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై.అశోక్‌రెడ్డి, డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్ ఉన్నారు.

నేటినుంచి అమ్మమాట.. అంగన్‌వాడీ బాట

నల్లగొండ: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మూడు సంవత్సరాలలోపు పిల్లలను బడిలో చేర్పిం చే కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యులను చేయాలన్నారు. అంగన్‌వాడీ ఆవరణను శుభ్రంగా ఉంచాలన్నారు. 10వ తేదీన పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని, 11న ఇంటింటికీ తిరిగి పిల్లలను గుర్తించాలన్నారు. తల్లిదండ్రులకు పాఠశాలలకు పూర్వ విద్య గురించి అంగన్‌వాడీ కార్యక్రమాల గురించి తెలియజేయాలన్నారు. 12 నుంచి 16 వరకు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో కిచెన్ గార్డెన్‌లను అభివృద్ధి చేయాలని, 17న సా మూహిక అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించాలన్నారు.

తల తాకట్టుపెట్టయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి

మిర్యాలగూడ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల ఇస్తామని గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉత్తర్వు పత్రాలను శాసనమండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు విడతల్లో రాష్ట్రంలో 20లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామన్నారు. తొలివిడతగా నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.5లక్షల ఇల్లు మంజూరు చేశామన్నారు. లబ్ధిదారులు ఎంత త్వరగా ఇంటిని నిర్మించుకుంటే అంత త్వరగా నాలుగు విడతల్లో రూ.5లక్షలు మంజూరు చేస్తామని 400 నుంచి 600 చదరపు అడుగుల్లో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో 98,600 ఇళ్ల నిర్మాణం చేపట్టి 30వేల ఇళ్లను అసంపూర్తిగా వదిలేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో పైలెట్ ప్రాజెక్టు గ్రామాల్లో 30వేల ఇళ్లను నిర్మించిందని, వారం పది రోజుల్లో వాటి గృహప్రవేశం చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సాదాబైనామాల దరఖాస్తులు 9.25లక్షలు పెండింగ్‌లో వున్నాయని, వాటిని భూభారతిలో పరిష్కరిస్తామన్నారు. 10,956 రెవెన్యూ గ్రామాల్లో గ్రామపాలనాధికారులను నియమించనున్నట్లు తెలిపారు.

చాలా ఏళ్లకు పేదలు ఇళ్లు వస్తున్నాయి : మండలి చైర్మన్ గుత్తా

రాష్ట్రంలో పేదలకు చాలా ఏళ్లకు ఇళ్ల వస్తున్నాయని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్రంలో 18 లక్షల దరఖాస్తులు రాగా, 16.50లక్షల ఇళ్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నా రు.తొలివిడతలో ప్రతీ నియోజకవర్గానికి 3,500ఇళ్ల మంజూరు చేసిందన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్, వెంకట్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ఆర్

ఎడమకాల్వ మరమ్మతులకు రూ.7కోట్లు: మంత్రి ఉత్తమ్

సాగర్ ఎడమకాల్వ మరమ్మతులకు రూ.7కోట్లు మంజూరు చేసినట్లు నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి 30టీఎంసీల ద్వారా ఉమ్మడి జిల్లాలో 3.5లక్షల ఎకరాలకు నీరందిస్తామన్నారు. కృష్ణా జలాల్లో రాష్ట్రం వాటా కోసం పోరాడతామన్నారు. గత వానాకాలం, యాసంగిలో 280 లక్షల మెట్రిక్‌టన్నులు ధాన్యాన్ని పండించిన రాష్ట్రం దేశంలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు.

ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు : మంత్రి కోమటిరెడ్డి

ఆర్థిక ఇబ్బందులున్నా ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం చెప్పినవే కాకుండా చెప్పవని కూడా పేదలకు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలాత్రిపాఠి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్, ఎమ్మెల్యే వీరేశం, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



ముందే దిగుబడి.. ఎక్కువ రాబడి

- అధిక సాంద్రత పత్తిసాగుకు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం
- ఎకరాకు రూ.ఐదు వేల సబ్సిడీ
- సన్న, చిన్నకారు రైతులకే అవకాశం

6

ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రాన్ని విద్యా సంస్థలకు నెలవుగా మార్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. హైదరాబాద్ నగరానికి అతి చేరువలో ఆధ్యాత్మిక క్షేత్రంగా, తెలంగాణ తిరుపతిగా అద్భుతమైన ఆలయంగా రూపుదిద్దుకున్న మహిమాన్విత స్వయంభు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో అంతర్జాతీయస్థాయి విద్యా సంస్థలు నెలకొల్పాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

- (ఆంధ్రజ్యోతి,యాదాద్రి)



ఆధ్యాత్మిక క్షేత్రంలో విద్యా సుగంధం

- సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం
- యాదగిరిగుట్టలో ఇప్పటికే మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రి, వేద పాఠశాలల నిర్మాణాలు
- రానున్న రోజుల్లో ప్రముఖ విద్యా సంస్థలను ఏర్పాటుచేసే యోచన

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తరహాలో యాదగిరిగుట్టకు త్వరలో వైటీడీ (యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్) బోర్డు ఏర్పాటు కానుందని, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తరహాలో ఇక్కడ నిర్మించే వైద్య కళాశాలను యూనివర్సిటీ స్థాయికి పెంచుతామని, ఈ ప్రాంతంలో దేశంలోనే గుర్తింపు పొందిన విద్యాసంస్థలను ఏర్పాటు చేసేలా తీర్చిదిద్దుతామని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్మితమైన యాదగిరిగుట్ట క్షేత్రంలో భవిష్యత్‌లో యూనివర్సిటీతో పాటు ప్రముఖ విద్యా సంస్థలతో కళకళలాడేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తోంది. అయితే ఇప్పటికే యాదగిరిగుట్టలో ప్రభుత్వ వైద్యకళాశాల, 100 పడకల జనరల్ ఆస్పత్రితోపాటు వేదపాఠశాలను నిర్మిస్తోంది. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయానికి అనుబంధంగా జరిగే నిర్మాణాలు ఆధ్యాత్మిక శోభ విలసిల్లేలా అత్యంత వైభవంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వం వైటీడీఏకు మొత్తం 2,457ఎకరాల భూమిని రెవెన్యూశాఖ పూర్తిస్థాయిలో అప్పగిస్తుందని, దాని నిర్వహణను వైటీడీఏ అధికారులు చూసుకోవాలని ప్రకటించింది. ప్రభుత్వ పరిధిలోని భూములపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించి, ఏప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్న అంశంపై చర్చించనున్నారు.

నాలుగు వైపులా రహదారులకు అనుసంధానంగా కూడళ్లు..

దేశంలోనే అద్భుత ఆలయంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని తిరుమల స్థాయిలో ప్రాచీన శిల్ప కళా రీతులతో అబ్బుర పరిచేలా నిర్మించారు. అంతర్జాతీయ ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి నలువైపులా రహదారులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఏదైనా యూనివర్సిటీ, ప్రముఖ విద్యాసంస్థలు నెలకొల్పిన పక్షంలో కొత్తగా రహదారులు నిర్మించాల్సిన అవసరం లేదు. నారసింహుడు కొలువైన కొండ చుట్టూ నాలుగు వరుసల రహదారిని నిర్మించారు. కొండ చుట్టూ ఆరు కిలోమీటర్ల రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. స్వామివారికి గిరిప్రదక్షిణ మొక్కు తీర్చడానికి గిరి ప్రదక్షిణ రోడ్డుతో పాటు నలువైపుల నుంచి క్షేత్రాన్ని చేరుకునేలా భక్తులకు మెరుగైన రవాణా సదుపాయాలకు అనుగుణంగా 165 అడుగుల వెడల్పు, 5.18 కి.మీ పొడవుతో రింగ్ రోడ్డును రూ.143కోట్ల అంచనాతో నిర్మించారు.

వైద్యకళాశాల, జనరల్ ఆస్పత్రి

యాదగిరిగుట్టకు 100 పడకల ఆస్పత్రి మంజూరైంది. ఇప్పటికే ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024-25 నుంచి తరగతులు ప్రారంభమయ్యాయి. దాతర్‌పల్లిలో వైద్య కళాశాలతోపాటు జనరల్ ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

గుట్టకు వేద పాఠశాల

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో వేద పాఠశాలను నిర్మించనున్నారు. యాదగిరిగుట్టకు పక్కనే ఉన్న పెద్దగుట్ట టెంపుల్‌సిటీ స్థలంలో దీన్ని నిర్మించనున్నారు. అందుకోసం 15ఎకరాల స్థలం ప్రభుత్వం కేటాయించింది. వేదపాఠశాల నిర్మాణానికి రూ.43.79కోట్లు మంజూరు చేసింది. ఆశ్రమం తరహాలో వేద పాఠశాలను మూడు దశలో నిర్మించనున్నారు. మొదటిదశలో రూ.10కోట్లు ఖర్చు చేయనున్నారు. రెండో దశకు రూ.23.79 కోట్లు నిధులు కేటాయించారు. తమిళనాడులోని శ్రీకంచి కామకోటి పీఠం, కాంచీపురం శృంగేరి పీఠం ఆధ్వర్యంలో వేద పాఠశాలను నిర్వహించనున్నారు. 2027నాటికి వేద పాఠశాల భవనాన్ని పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేయాలి

ఎస్పీ శరత్ చంద్రపవార్



నల్లగొండ టౌన్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలని ఎస్పీ శరత్ చంద్రపవార్ కోరారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించాలన్నారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

టీటీసీ అభ్యర్థుల ధ్రువీకరణపత్రాల పరిశీలన

నల్లగొండ టౌన్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని డైట్ కళాశాలలో టీటీసీకి ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన సోమవారం ప్రారంభమైంది. ప్రభుత్వ డైట్‌లో 100 సీట్లు, ప్రైవేట్ ఉపాధ్యాయ ట్రైనింగ్ కళాశాలలో 350 సీట్లు మొత్తం 450 సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహించి భర్తీ చేయనున్నారు. ఈ ప్రక్రియ ఈ నెల చివరి వరకు కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కానుగల నరసింహ తెలిపారు.



ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

ఎమ్మార్పీకే విత్తనాలను విక్రయించాలి : ఏవో సరిత

అడవిదేవులపల్లి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ఫర్టిలైజర్స్ దుకాణదారులు రైతులకు ఎమ్మార్పీ ధరలకే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను విక్రయించాలని ఏవో గుర్రం సరిత అన్నారు. మండలకేంద్రంలోని మన గ్రోమోర్ కేంద్రాన్ని సోమవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. విత్తన, ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్‌బుక్స్ రికార్డులను పరిశీలించారు. రైతులు విత్తనాలను లైసెన్స్ కలిగిన దుకాణ డీలర్ల వద్దే కొనుగోలు చేయాలని సూచించారు. ఆమె వెంట ఏఈవోలు, సిబ్బంది ఉన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి - బీజేపీ

మిర్యాలగూడ టౌన్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతిజ్ఞ కృరూ కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన కార్యశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ పాలనలో జరిగిన అభివృద్ధి, సాధించిన విజయాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో నాయకులు వెంకటరమణ, వీటీయాదవ్, శివశంకర్, నిరంజన్‌రెడ్డి, హరిప్రసాద్, యాదగిరి, పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో విక్రయాలకు 16న వేలంపాట

దామరచర్ల, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లేపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీబంగారు మైసమ్మ తల్లి ఆలయంలో వివిధ విక్రయాల హక్కును పొందేందుకు ఈ నెల 16వ తేదీన ఉదయం 11 గంటలకు దేవాలయ ఆవరణలో వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొబ్బరికాయల విక్రయం, దున్నపోతులు సేకరించుకునే హక్కు, పూలదండలు, నిమ్మకాయలు విక్రయం, కొబ్బరి చిప్పలు, తలనీలాలు సేకరించుకునే హక్కు, లడ్డు ప్రసాదం విక్రయాలకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది కాలానికి కొబ్బరికాయలు, దున్నపోతుల సేకరణ, లడ్డూ ప్రసాదం విక్రయాల హక్కు కోసం రూ.1లక్ష, నిమ్మకాయల విక్రయం, కొబ్బరిచిప్పల సేకరణ, తలనీలాలు సేకరించుకునే హక్కుకు రూ.50వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు.

పట్టపగలే మట్టి దోపిడీ

- సాగర్ ప్రధాన ఎడమ కాల్వ నుంచి తోలకం
- వందల ట్రాక్టర్ల మట్టి తరలించి విక్రయం
- పొలాల్లో కలుపుతూ కాల్వ కట్ట ఆక్రమణ
- కాల్వకు పొంచి ఉన్న ప్రమాదం
- అధికారులకు తెలిసినా ఆగని దందా


పక్కన పొలాల్లో కుప్పలుగా పోసిన మట్టి


ఈ కాల్వ కట్ట మట్టి ఇదే

మట్టి బంగారమైంది. భూముల ధరలు పెరుగుదలతో చారెడు మట్టి దొరకడమే కష్టంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో మట్టి మాఫీయా నాగార్జునసాగర్ ప్రధాన ఎడమ కాల్వను కట్టనే ఏకంగా చెరపట్టింది. పట్ట పగలే వందల ట్రాక్టర్లలో మట్టి తరలిస్తున్నా.. పట్టించుకునే వారే కరువయ్యారు. అధికారులకు అంతా తెలిసినా ప్రయోజనం లేకుండా పోయింది.

- (ఆంధ్రజ్యోతి,త్రిపురారం)

నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాల్వ ముకుందాపురం సమీపంలోని 38.3 నుంచి కంపాసాగర్ ఎత్తిపోతల పథకం 39 కిలోమీటర్ల వద్ద ఎడమకాల్వ కట్టను ఎక్స్‌కవేటర్‌ను ఉపయోగించి వందల ట్రాక్టర్ల మట్టిని పక్కన పొలాల్లో పోస్తున్నారు. కొద్ది రోజులుగా రాత్రీ పగలు తేడా లేకుండా మట్టి దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. సుమారు ఎకరం ప్రాంతంలో మట్టి డంపింగ్ చేసి అక్కడి నుంచి రవాణా చేస్తున్నారు.

మట్టి కుప్పలుగా పోసి విక్రయానికి సిద్ధంగా ఉంచారు. ట్రాక్టర్ మట్టి సుమారు వెయ్యి రూపాయలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. కాల్వకట్ట ఆ ప్రాంతంలో చాలా ఎత్తుగా ఉండటంతో కింద నుంచి పక్కా ప్రణాళికతో తరలిస్తున్నారు. మట్టి తీసి వేసిన తర్వాత వచ్చే ఖాళీ స్థలాన్ని పక్కన ఉన్న పొలాలు రైతులు సాగు భూమిగా మారుస్తున్నారు. మట్టి దోపిడీతో పాటు కాల్వ భూమి కబ్జాకు గురవుతోంది.ఇప్పటికే చాలా వరకు కా ల్వ కట్ట ఆక్రమణకు గురికావడంతో చివరకు కా ల్వకట్ట పది అడుగులు వెడల్పు లేకుండా పోయింది.

ప్రమాదం అంచున...

సాగర్ కాల్వ వెడల్పు సుమారు 600 అడుగులు ఉండాల్సి ఉండగా రెండు వైపులా కట్టల మట్టిని తరలించడంతో వంద అడుగుల మేర ఆక్రమణకు గురైంది. కాల్వ కట్టలు కనీసం పది అడుగుల మేర వెడల్పు లేకపోవడంతో ట్రాక్టర్లు వెళ్లలేని దుస్థితి ఏర్పడింది. చాలా ప్రాంతాల్లో కాల్వకట్ట రెండు వైపులా యథేచ్ఛగా కబ్జా జరిగింది. కాల్వకట్ట వెంట ఉన్న పొలాలు ఉన్న రైతులు ఏళ్ల తరబడి మట్టి తరలిస్తూ సాగు భూమిగా మార్చుకుంటున్నారు. కాల్వ కట్టలు బలహీన పడి గండ్లు పడే అవకాశం ఉన్నా అధికారులకు మాత్రం ఇవేమీ కనిపించడం లేదు. కాల్వకు ఎలాంటి చిన్న ఉపద్రవం వచ్చినా కనీసం లారీలు వెళ్లే పరిస్థితి లేదు. దీంతో ఏ మేరకు ఆక్రమణలు జరిగాయే ఊహించవచ్చు. రెండేళ్ల క్రితం ముప్పారం వద్ద ఎడమ కాల్వ గండి పడితే మట్టి అందుబాటులో లేక చివరకు సుదూరంలో ఉన్న చెరువు మట్టిని తరలించడానికి అధికారులు చాలా వ్యయ ప్రయాసలు పడ్డారు. ఇంత జరిగినా అధికారుల్లో మార్పు రావడం లేదు. మట్టి తరలింపుపై అధికారులకు సమాచారం అందినా ఏమి తెలియనట్లుగా ఉన్నారంటే.. మట్టి తరలింపు వెనుక ఎవరు ఉన్నారో అని ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఇప్పటికైనా మట్టి దోపిడీని అరికట్టి కాల్వను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. మట్టి తరలింపుపై ఎడమ కాల్వ ఎస్సెస్పీ డీఈ వివరణ కోరగా అక్కడ ఎలాంటి మట్టి తరలింపు జరగడం లేదని సిబ్బంది అక్కడికి వెళ్లినపుడు రెండు ట్రాక్టర్లు మాత్రమే ఉన్నాయని చెప్పారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

హర్షిత, వ్యవసాయ అధికారి



ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి హర్షిత అన్నారు. దీని వల్ల బహుళ ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. అంతేకాకుండా విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. సోమవారం ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

(తిరుమలగిరి (సాగర్), ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి: ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎలా చేయించుకోవాలి? వాటి వల్ల ఉపయోగాలేమిటి?

ఏవో: పట్టాదారు పాస్‌పుస్తకం ఉన్న వారు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. దీని కోసం ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్లతో వచ్చి వ్యవసాయాధికారులను సంప్రదించాలి. రానున్న రోజుల్లో ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ, సబ్సిడీ పథకాలు అందాలంటే ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

ఆంధ్రజ్యోతి: ఈ సీజన్‌లో విత్తనాలను రైతులు ఎప్పుడు విత్తాలి?

ఏవో: ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వర్షపాతం కనీసం 2.5 సెం.మీ దాటితేనే, సరైన తేమశాతం ఉన్నప్పుడే రైతులు తమ పొలాల్లో విత్తనాలను విత్తాలి. విత్తుకునే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: నకిలీ విత్తనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఏవో: మండలంలో నకిలీ విత్తనాలపై నిరంతరం నిఘా ఉంచాం. ఎవరైనా దళారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే 8977751350 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలి. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: విత్తనాల ఎంపికలో రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఏవో: సాగుకు విత్తన ఎంపిక ఎంతో ప్రధానం. రైతులు మేలు రకమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి. దుకాణాల్లో కొనుగోలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి. అదేవిధంగా కొనుగోలు చేసిన రశీదులను తమ వెంటే ఉంచుకోవాలి.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుత సీజన్‌లో పంటల విస్తీర్ణం, ప్రణాళిక ఎలా ఉంది?

ఏవో: ప్రస్తుత సీజన్‌లో 19వేల ఎకరాల్లో పత్తి, సాగర్ ఎడమకాల్వ ద్వారా నీరు వస్తే వరి పంట 13వేల ఎకరాలు, మిర్చి 500 ఎకరాలు, కందులు 700 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసే అవకాశం ఉంది.

ఖబ్రస్తాన్ వెళ్లేందుకు దారి చూపాలి

చింతపల్లి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొడుకొండ్ల గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 107, 108లో ఖబ్రస్తాన్‌కు వెళ్లడానికి దారి చూపాలని ముస్లింలు కోరారు. సోమవారం వారు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖబ్రస్తాన్‌కు వెళ్లడానికి గొడుకొండ్ల రిజర్వాయిర్ ముందు నుంచి వెళ్లడానికి నక్షబాట ఏర్పాటు చేశారు.

కొంతమంది ఆ స్థలాన్ని ఆక్రమించుకోవడం వల్ల ఇబ్బంది పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎండీ యూసుఫ్, ఖదీర్, రఫీక్, రషీద్, మజీద్, నయీం, ఖలీల్‌బేగ్, అక్బర్, బాబర్, జాబేర్ తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : జైవీర్‌రెడ్డి


కేజీబీవీ పాఠశాల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), జూన్ 9 (ఆంధ్రజ్యోతి): నూతనంగా ఏర్పాటైన మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో సుమారు రూ.3.33కోట్ల వ్యయంతో నిర్మించిన కేజీబీవీ పాఠశాలను సోమవారం ఆయన ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం ఏర్పాటైన క్రమంలో అరకొర వసతుల మధ్య చిన్న గదుల్లో సుమారు 50మంది విద్యార్థులకు కేజీబీవీ ప్రారంభమైందని తెలిపారు. పలుమార్లు ఈ పాఠశాలను సందర్శించినప్పుడు విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి నిర్మాణ పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రహరీ గోడకు నిధులు ఇవ్వాలని పాఠశాల ఎస్‌వో కవిత కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ పాఠశాలకు రాజవరం మెయిన్‌రోడ్డు నుంచి వచ్చే విధంగా సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ భవనాలకు సొంత భవనాలను నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి మాట్లాడుతూ కేజీబీవీకి నూతన భవనం ఏర్పాటు చేయడం హర్షనీయమని, ఇదే పాఠశాలకు జూనియర్ కళాశాల కూడా మంజూరు కావడంతో ఈ ప్రాంత పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి రాజవరం గ్రామంలో నిర్వహించిన చౌడమ్మ చెరువు జాతరలో పాల్గొని అక్కడి ఆలయంలో స్థానిక యాదవులతో కలిసి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో మల్లేశ్వర్, ఎంఈవో శ్రీనివాస్, ఈఈ శైలజ, ఎస్‌వో కవిత, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, మాజీ జడ్పీటీసీ ఆంగోతు సూర్యభాష్యనాయక్, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్‌రెడ్డి, నాయకులు శాగం రాఘవరెడ్డి, శాగం నాగిరెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయం

హాలియా, జూన్9(ఆంధ్రజ్యోతి): మందకృష్ణ మాదిగ నిర్ణయం మేరకు అసమానతలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకుడు కొమిరె స్వామిమాదిగ అన్నారు. హాలియాలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో సోమవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాజీలేని పోరాటం వల్లే వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేయాలని అన్నారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా సమన్వయకర్త జానకిరామయ్య చౌదరి, నాయకులు తరి ఏడుకొండలు, దున్న ఈదయ్య, మేడి సైదులు, కల్యాణ్, నర్సింహ, గిరి, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు

దేవరకొండ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాములునాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన బీజేపీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపినట్లు ఆంజనేయులు ప్రకటనలో తెలిపారు.

'పదవి ఇవ్వకపోవడం బాధాకరం'

చింతపల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే బాలునాయక్‌కి మంత్రివర్గంలో అవకాశం ఇవ్వకపోవడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో 30 సంవత్సరాలుగా ఉంటూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి నిరంతరం పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో లంబాడ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మౌలిక వసతి సౌకర్యాల కల్పన కోసం ఎమ్మెల్యే కృషి అమోఘమన్నారు.

బీసీ సంఘం నేతల ముందస్తు అరెస్ట్

దేవరకొండ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్‌ను సోమవారం దేవరకొండ పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌చేసి దేవరకొండ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కొద్ది సేపు తర్వాత సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీ ముట్టడిస్తారని ముందస్తు సమాచారంతో అరెస్ట్ చేసినట్లు సీఐ నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

బకాయిలను వెంటనే విడుదల చేయాలి

దేవరకొండ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు బకాయిలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రూ.4 వేల కోట్లకుపైగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

కొండమల్లేపల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మండల కేంద్రంలోని పెండ్లిపాకల ఎక్స్‌రోడ్డు వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ అజ్మీర రమేష్ పాల్గొని మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా జరిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం ద్వారా జరిగే ప్రమాదాల గురించి వివరించారు. కార్యక్రమంలో టీడీఆర్‌బీ ఇన్‌చార్జ్ హెచ్‌సీ ఈ.రాజు, డీటీఆర్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

పంటల మార్పిడితో అధిక దిగుబడులు

నిడమనూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): పంటల మార్పిడితో పాటు, ఆధునిక పద్ధతులతో సాగు చేసి అధిక దిగుబడులు సాధించవచ్చని కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎన్. లింగయ్య, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని బొక్కమంతలపహడ్ గ్రామంలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు పేరిట నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. రైతులు అధిక దిగుబడుల కోసం ఎక్కువ మోతాదులో యూరియాను, రసాయనిక ఎరువులను వినియోగిస్తున్నారని, అవసరం మేరకే వాటిని వినియోగించాలని సూచించారు. దీంతో పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుందని, అదే విధంగా సేంద్రీయ ఎరువులను వాడాలన్నారు. సస్యరక్షణ చర్యలతో తెగుళ్లను నివారించుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల, అధికారుల సలహాలు, సూచనలు పాటించి పంటలు సాగు చేయాలన్నారు. విత్తన సేకరణ. పంటల సాగు, సేంద్రీయ ఎరువులు, తెగుళ్ల తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏవో మునికృష్ణయ్య, ఏఈవో అనిల్‌నాయక్, మాజీ సర్పంచ్ పిల్లి రమేష్‌యాదవ్, రైతులు ఆవుల జానయ్య, చింతకుంట్ల మల్లారెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి


నియామక పత్రాలు అందజేస్తున్న ఆంజనేయులు

దేవరకొండ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్ర ఆంజనేయులు అన్నారు. దేవరకొండలో జరిగిన అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సమాజంపై సామాజిక అవగాహన కలిగిన వారికి అంబేడ్కర్ యువజన సంఘం బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి వెంకట్ ఆదేశాలమేరకు నూతన కమిటీలను ఎంపిక చేసినట్లు తెలిపారు. దేవరకొండ ని యోజకవర్గ అంబేడ్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కొండ్రపల్లి నగేష్, జిల్లా కార్యదర్శిగా సలికినేని జీవ, దేవరకొండ మండల అధ్యక్షుడు సలికినేని సాలయ్య, చందంపేట మండల అధ్యక్షుడు నాగిళ్ల వెంకటయ్య, కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడిగా కూర శ్రీకాంత్‌లను నియమించి నియామక పత్రాలు అందజేసినట్లు ప్రకటించారు. సమావేశంలో అంబేడ్కర్ యువజన సంఘం నాయకు లు జీవ, నగేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చేయాలి

● పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు


సమావేశంలో మాట్లాడుతున్న పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు

మిర్యాలగూడ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలని ప్రొగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే భవన్‌లో సోమవారం నిర్వహించిన పీఎస్‌యూ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మా ట్లాడారు. విద్యాసంవత్సరం ప్రారంభం కావస్తున్నా ప్రభుత్వం పాఠశాలలోని సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. మూ సివేతకు గురైన పాఠశాలలను తెరిచి పాఠశాలల బలోపేతం చేయా లని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోయాయన్నారు. విద్యార్థులు లేరనే సాకుతో పాఠశాలలు, కళాశాల లు, వసతిగృహాలు, గురుకులాలను ప్రభుత్వం మూసివేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ నిబంధ నలు పాటించకుండా, అనుమతులు లేకుండానే బ్రాంచీల పేరుతో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తు న్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రైవేట్ , కార్పొరేట్ల విద్యాసంస్థల ఫీజు దో పిడీని అరికట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో పీఎస్‌యూ జిల్లా కన్వీనర్ మచ్చ వంశీ, కో-కన్వీనర్ నల్లగంతుల అజయ్, మల్ల అజయ్, అరుణ్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూసమస్యల పరిష్కారం


కొమ్మెపల్లిలో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి

దేవరకొండ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి అమలుచేస్తుందని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండ లంలోని కొమ్మెపల్లి, మడమడక గ్రామాల్లో సోమవారం నిర్వహించిన జరిగిన భూభారతి 2025 చట్టం రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. కొమ్మెపల్లిలో 27 దరఖాస్తులు, మడమడకలో 15 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. భూసమస్యలన్నీ రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ కర్ణాకర్‌రెడ్డి, లోకసాని శ్రీధర్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి: భూ భారతి చట్టం అమలులో భాగంగా కొండమల్లేపల్లి మండల పరిధిలోని అచ్చంపేట పట్టి, పేర్వాల, కొల్‌ముంతలపహడ్ గ్రామాల్లో సోమవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి మొత్తం 26 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, డీటీ ప్రశాంత్, ఆర్‌ఐ శ్రీనివాస్, దయాకర్‌రెడ్డి, జేఏ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు పనులు సత్వరమే పూర్తి చేయాలి

● ఎమ్మెల్సీ సత్యం


పీటీనగర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సత్యం

చింతపల్లి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. చింతపల్లి మండలంలోని వేంకటేశ్వరనగర్(మాల్)లో సోమవారం నిర్వహించిన సీపీఐ మండల కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ముందుగా సీపీఐ జెండా ఎగురవేసి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. బీఆర్‌ఆర్ హయంలో కేవలం పార్టీకి చెందిన నాయకులకు సంక్షేమ పథకాలు అందించి రాజకీయ లబ్ధి కోసమే పని చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి సామాజిక న్యాయం తన వంతుగా కృషి చేస్తానన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీపీఐ అండగా ఉంటుందని అన్నారు. సమావేశంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, నాయకులు పాండురంగారావు, యుగంధర్‌రావు, అంజల్‌రావు, శేఖర్, పరశురాములు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం అభినందనీయం

హాలియా, జూన్ 9(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు, నిరుపేదలకు నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందా సైదులురావుగౌతమ్ అన్నారు. అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో సోమవారం మందా రామయ్య, బిక్షమమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు సైదులురావుగౌతమ్, సత్యనారాయణ, రంజిత్‌రావుల సహకారంతో గ్రామంలోని దివ్యాంగులకు, నిరుపేదలకు ఒక నెలకు సరిపడా రూ.10 వేల విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల్లో దైవాన్ని చూడాలని, మానవత్వాన్ని చాటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత పోలీస్ అధికారి యడవల్లి సోమశేఖర్, మందా జయంత్‌రాం, యడవల్లి దుర్గమ్మ, యడవల్లి మణితేజ్, కొండా సతీస్, రమేష్, దేవిక, సోమమ్మ, రమేష్, రవీంద్ర, శంకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.